అక్షర విజేత
రిపోర్టర్లు కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :336 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం- 30 - జూలై- 2025

## అలాంటి సమయంలో యుద్ధాన్ని ఎందుకు ఆపారు?:

లోక్‌సభలో ప్రశ్నించిన ప్రియాంక గాంధీ

నాయకత్వం అంటే క్రెడిట్ తీసుకోవడం కాదు..

బాధ్యత అన్న ప్రియాంక గాంధీ

కాల్పుల విరమణ ప్రకటన ట్రంప్ చేయడం ప్రధానమంత్రి

బాధ్యతారాహిత్యమన్న ఎంపీ

గతం గురించి మాట్లాడుతున్న వారు ప్రస్తుతం

జరుగుతున్న వాటికి సమాధానం చెప్పడంలేదని విమర్శ



ఢిల్లీ : శత్రువులు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితుల్లో యుద్ధాన్ని ఎందుకు నిలిపివేశారో చెప్పాలని వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ మిగతా..2లో

## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు

ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి

నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం



అమరావతి :గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన మిగతా..2లో

### సింగపూర్‌లో మంత్రి లోకేష్ బిజీ బిజీ..

## పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

- ఏపీకి పెట్టుబడులపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు.
- వరుస భేటీలతో మంత్రి లోకేష్ మంగళవారం బిజీ బిజీగా ఉన్నారు.
- క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లోని షాంగ్రీలా హొటల్‌లో సమావేశం అయ్యారు.



అమరావతి: ఏపీకి పెట్టుబడులపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. వరుస భేటీలతో మంత్రి లోకేష్ ఇవాళ(మంగళవారం జులై 29) బిజీ బిజీగా ఉన్నారు. క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లోని షాంగ్రీలా హొటల్‌లో సమావేశం అయ్యారు. ఏపీలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లల్లో క్యారియర్ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిల్వలకోసం స్థిరమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరుణ్ భాటియా పేర్కొన్నారు.

**ఏపీలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలి: మంత్రి నారా లోకేష్**

సింగపూర్‌లో ఎస్టీ టెలీమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్‌తో మిగతా..2లో

## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

### సింగపూర్ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు పిలుపు

- సింగపూర్ లో చంద్రబాబు బృందం మూడో రోజు పర్యటన
- సింగపూర్ పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- ఏపీలో అనుకూల పరిస్థితులపై వివరణ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని... 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ మిగతా..2లో

### ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ

## సహించమన్న రక్షణ మంత్రి!

- పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులు హతం
- రాజ్యసభలో తెలిపిన రాజ్?నాథ్? సింగ్?



ఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌ను తాత్కాలికంగా నిలిపివేశామని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. దాయాది దేశం మళ్లీ దుస్సాహసానికి ఒడిగడితే ఆపరేషన్ సిందూర్‌ను మళ్లీ ప్రారంభించేందుకు వెనుకాడమని తేల్చిచెప్పారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని చెప్పారు. రాజ్యసభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చను ప్రారంభించిన రక్షణమంత్రి దేశ భద్రత విషయంలో విపక్షాలు కూడా బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. దేశ భద్రత విషయంలో మన వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని విపక్షాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. 1962, 71 యుద్ధాల్లో విపక్షంలో ఉన్నప్పుడు తాము నిర్మాణాత్మక పాత్ర పోషించామని చెప్పారు. సైన్యానికి జరిగిన ఆస్తినష్టంపై తాము ఆనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదని గుర్తుచేశారు. తమది కూడా భారత్ అని పీవోకేలోని ప్రజలు పలికే రోజు తప్పక వస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లున్నాయి. భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 2014 కంటే 35 రెట్లు పెరిగాయి. 2014లో రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు మిగతా..2లో

## మోదీకి దమ్ముంటే ట్రంప్ ఓ అబద్ధాల కోరు అని పిలవాలి




- పార్లమెంటులో ఆపరేషన్ సిందూర్ పై చర్చ
- మోదీ ఇమేజ్ కాపాడుకోవడానికే ఈ ఆపరనేషన్ అని రాహుల్ విమర్శలు
- ట్రంప్ వ్యాఖ్యలను ఎందుకు ఖండించడంలేదని నిలదీత

ఢిల్లీ : పార్లమెంటు సమావేశాల్లో 'ఆపరేషన్ సిందూర్'పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

### ఆపరేషన్ సిందూర్‌పై అమిత్ షా ప్రసంగం..

## స్పందించిన నరేంద్ర మోదీ

- ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధానమంత్రి
- ఉగ్రవాదుల ఏరివేతలో ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ కీలక పాత్ర పోషించాయని వెల్లడి
- హోంమంత్రి అమిత్ షా వీటి గురించి పూర్తి వివరణ ఇచ్చారన్న మోదీ



ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన ప్రసంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ సిందూర్, ఇటీవల ఆపరేషన్ మహదేవ్ కీలక పాత్ర పోషించాయని ప్రధానమంత్రి అన్నారు. వీటి గురించి హోంమంత్రి అమిత్ షా పూర్తి వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలను ఆయన మిగతా..2లో

### బీసీ రిజర్వేషన్లపై

## బీఆర్ఎస్ కార్యాచరణ..




- బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది.
- తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది.
- కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది.

## మున్సిపల్ శాఖపై సీఎం సమీక్ష

- హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- పట్టణాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.
- "నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.



మిగతాది 2లో

హైదరాబాద్: కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని చెప్పారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని

రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై సమీక్షించారు.

**విద్యార్థులకు గుడ్ న్యూస్**

### మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ సంఘాల నేతలు..




- ప్రభుత్వ పరిపాలనలో కీలకమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
- ప్రభుత్వ పథకాల అమలులో అన్ని స్థాయిల్లోని రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.

హైదరాబాద్: రాష్ట్రంలో 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.

## ఆపరేషన్ సిందూర్‌పై అమిత్ షా ప్రసంగం..

# స్పందించిన నరేంద్ర మోదీ

తన ప్రసంగంలో పూర్తిగా వివరించారని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు అమిత్ షా లోక్‌సభలో మాట్లాడిన గం. 1.14 నిమిషాల వీడియోను సామాజిక మాధ్యమ వేదికగా పంచుకున్నారు. అంతకుముందు, అమిత్ షా లోక్‌సభలో ప్రతిపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పీవోకే ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైన్యం పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధానమంత్రి ఏకపక్షంగా కాల్పుల విరమణను ప్రకటించడం వల్ల ఆ అవకాశం చేజారిపోయిందని వ్యాఖ్యానించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు.

# మోదీకి దమ్ముంటే ట్రంప్ ఓ అబద్ధాల కోరు అని పిలవాలి

ఈ ఆపరేషన్ ప్రధానంగా ప్రధాని మోదీ వ్యక్తిగత ప్రతిష్ఠను కాపాడుకోవడానికే నిర్వహించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత కంటే వ్యక్తిగత ఇమేజ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పరోక్షంగా విమర్శించారు. తన విమర్శల పరంపరను కొనసాగిస్తూ, భారత-పాకిస్థాన్ ఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సంచలనాత్మక వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం వహించడాన్ని ప్రశ్నించారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ తన ఘనతే అని, అందుకోసం వాణిజ్యాన్ని ఒక సాధనంగా ఉపయోగించానని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను మోదీ ఎందుకు ఖండించడం లేదని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన ట్రంప్‌ను 'అబద్ధాలకోరు' అని మోదీ ప్రకటించాలని గాంధీ సూటిగా సవాల్ విసిరారు. ఒక దేశాధినేత మన వ్యవహారాల్లో వ్యాఖ్యలు చేసినప్పుడు భారత ప్రభుత్వం స్పందించకపోవడం ఆశ్చర్యకరమని గాంధీ అన్నారు. దీంతో పాటు, పాకిస్థాన్ జనరల్ ఆసిమ్ మునీర్‌తో డొనాల్డ్ ట్రంప్ సమావేశం కావడంపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జనరల్ ఆసిమ్ మునీర్‌కు పహల్గామ్ ఉగ్రదాడితో సంబంధం ఉందని ఆరోపిస్తూ, అలాంటి వ్యక్తిని ట్రంప్ కలిసినప్పుడు ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని లదీశారు. దేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి సున్నితమైన అంశాలపై ప్రధాని ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై ఇండోనేషియాలోని భారత రక్షణ శాఖ అటాషే కెప్టెన్ శివకుమార్ చేసిన కీలక వ్యాఖ్యలను కూడా రాహుల్ గాంధీ ప్రస్తావించారు. పాకిస్థాన్ సైనిక స్థావరాలను లేదా వారి వైమానిక రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోకుండా కొన్ని 'రాజకీయ నాయకత్వ పరిమితులు' అడ్డుకున్నాయని, అందువల్లే భారతదేశం కొన్ని విమానాలను కోల్పోయిందని శివకుమార్ పేర్కొన్నట్లు గాంధీ గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలు దేశ భద్రతపై రాజకీయ నాయకత్వం పాత్ర గురించి తీవ్ర ప్రశ్నలు లేవనెత్తాయని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

# అలాంటి సమయంలో యుద్ధాన్ని ఎందుకు ఆపారు?:

కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాయకత్వం అంటే కేవలం క్రెడిట్ తీసుకోవడం మాత్రమే కాదని, బాధ్యత కూడా ఉండాలని అన్నారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ప్రకటనను అమెరికా అధ్యక్షుడు చేయడం ప్రధానమంత్రి మోదీ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ గురించి అమిత్ షా మాట్లాడారని, కానీ అకస్మాత్తుగా యుద్ధాన్ని ఎందుకు ఆపారో చెప్పడం లేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలో యుద్ధాన్ని ఆపడం మొదటిసారి అయితే, దానిని అమెరికా అధ్యక్షుడు ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. బైసరన్ వ్యాలీకి వేలాది మంది వస్తారనే విషయం ప్రభుత్వానికి తెలియదా? అని ఆమె నిలదీశారు. పాకిస్థాన్ ఇంతటి దారుణానికి పాల్పడుతుందని మన నిఘా వర్గాలు ఎందుకు గుర్తించలేకపోయాయని ప్రశ్నించారు. మన ప్రభుత్వం, నిఘా సంస్థల వైఫల్యమే దాడికి కారణమని, దీనికి బాధ్యత వహించేది ఎవరని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం గురించి మాట్లాడేవారు ప్రస్తుతం జరుగుతున్న ఘటనలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు.

## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ..

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్‌లోని బీసీ నేతలతో కలసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడానికి నయా ప్లాన్ చేశారు. ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖరిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు.

### బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం

కాగా, బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో ఇవాళ(మంగళవారం జులై 29) బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగస్ 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడనికి ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ సంఘాల నేతలు..



ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రెవెన్యూ ఉద్యోగ సంఘాలు, జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సంఘాల నాయకులు మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీసీఎల్ఏ లోకేష్ కుమార్ కు, ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ పరిపాలనలో కీలకమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్ని స్థాయిల్లోని రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. అన్ని క్యాడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

### విద్యార్థులకు గుడ్ న్యూస్

ఈ పదోన్నతులు రెవెన్యూ శాఖలో ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని పెంచి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయడానికి దోహదపడతాయన్నారు. వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూ శాఖలో పదోన్నతుల శకం మొదలైందన్నారు. చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుతం 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించిందన్నారు. ఇదే కాకుండా సీనియర్ అసిస్టెంట్ నుంచి నయాబ్ తహశీల్దార్ వరకు పదోన్నతులను కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలోని 10,954 గ్రామాలలో జీపీఓల నియామకం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తహశీల్దార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.భిక్షం, తహశీల్దార్ల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ, సెక్రెటరీ జనరల్ పూల్ సింగ్, పాల్ సింగ్ పాల్గొన్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి:

మొదటి పేజి తరువాయి

పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఏపీ గ్రోత్ ఇంజిన్ గా విశాఖ

నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో భేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

### జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం లక్ష్యం

అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై



చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ఆపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి

అలాగే, విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.

### సింగపూర్ ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్దంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు.

### ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు.

### మంత్రి లోకేశ్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ

ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్ ప్రెసిడెంట్ తేజ ధర్మ, వైస్ ప్రెసిడెంట్-ఏపీఏసీ గౌతమ్ ఆనంద్, ఏపీ ప్రభుత్వం ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా, టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్న రక్షణ మంత్రి!

మొదటి పేజి తరువాయి

రూ.686 కోట్లుగా ఉండగా 2024 నాటికి రూ.24 వేల కోట్లకు పైగా రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు. వంద దేశాలకు పైగా రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు జరుగుతున్నాయి. 2029 నాటికి రూ.50 వేల కోట్ల రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు లక్ష్యం. రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 10 అగ్ర దేశాల సరసన నిలిచాం. భారత్ ఆత్మనిర్భర్ లక్ష్యం సాధిస్తుందని పూర్తి నమ్మకం ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు మద్దతిచ్చే దేశాలకు సందేశం ఇచ్చాం. పాక్ సైనికులు యుద్ధ మైదానంలో భారత్‌పై గెలవలేరు

### రాజ్?నాథ్? సింగ్?, రక్షణ మంత్రి

"మే 10న భారత వాయుసేన పాకిస్థాన్‌కు చెందిన పలు వాయు స్థావరాలపై దాడులు చేసింది. దీంతో పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చింది. దాడులను ఆపాలని పాక్? డీజీఎంవో ఛానల్ ద్వారా వేడుకుంది. దాయాది దేశం విజ్ఞప్తి చేయడంతోనే దాడులను ఆపి ఆపరేషన్ సిందూర్‌ను తాత్కాలికంగా నిలిపివేశాం" అని రాజ్?నాథ్? అన్నారు.

### ఉగ్రవాద నిర్మూలన మీ వల్ల కాకపోతే మేం సాయం చేస్తాం: రాజ్?నాథ్?

ఆపరేషన్? సిందూర్?, ఉగ్రవాదానికి సంబంధించి పలు కీలక విషయాలు గురించి రాజ్?నాథ్? ప్రస్తావించారు. ఉగ్రవాదం పూర్తిగా అంతం కావాలని భారత్? కోరుకుంటోందన్నారు. 'మీరు ఉగ్రవాదాన్ని నిర్మూలించలేకపోతే, భారత్? సాయం చేస్తుంది. మేం అందుకు సిద్ధంగా ఉన్నాం' అని పాక్?కు సలహా ఇచ్చారు. సరిహద్దుకు ఆవతలి వైపు పోరాడగల సత్తా భారతసైనికులకు ఉందని ఆపరేషన్? సిందూర్?తో నిరూపించామని ఆయన అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు తీవ్రవాదులను భారత దళాలు



అంతమొందిచాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన భారత దళాలను అభినందించారు. పహల్గాంలో ఉగ్రదాడిపై మోదీ గట్టి సందేశం ఇచ్చారని గుర్తుచేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్? ఎక్కడికైనా వెళుతుందని స్పష్టమైన సందేశం ఇవ్వడమే భారత్? ప్రతిస్పందన, ఆపరేషన్ సిందూర్? లక్ష్యం అని ఆయన నొక్కి చెప్పారు.

# సింగపూర్‌లో మంత్రి లోకేష్ బిజీ బిజీ.. పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

మొదటి పేజి తరువాయి

మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. భారత్‌లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డేటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్టీ టెలిమీడియా గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఉత్తరప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లావత్ వెల్లడించారు.

### గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించాలి: మంత్రి నారా లోకేష్

సింగపూర్ పర్యటనలో మూడో రోజు గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ



బ్రెన్స్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎంఓయూలు చేసుకున్న ప్రాజెక్టలతో పాటు ఏపీ ప్రతిపాదనలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని డ్రూ బ్రెన్స్ వెల్లడించారు.

### ఏపీలో మురాటా ఎలక్ట్రానిక్స్ ఏర్పాటు చేయాలి: మంత్రి నారా లోకేష్

సింగపూర్ పర్యటనలో భాగంగా మురాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ హిరోయికి నివాతో మంత్రి నారా లోకేష్ సమావేశం అయ్యారు. ఏపీలో మురాటా ఎలక్ట్రానిక్స్ అధునాతన ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేష్ కోరారు. ఏపీలో ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ ద్వారా ప్రత్యేక క్లస్టర్లలో సంబంధిత యూనిట్ల ఏర్పాటుపై ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని, అడ్వాన్స్ డ్ ఏరోస్పేస్ పరికరాల తయారీకి మద్దతు ఇచ్చే అనుబంధ యూనిట్లను ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి నారా లోకేష్ సూచించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని మురాటా ఎండీ తెలిపారు.

# మున్సిపల్ శాఖపై సీఎం సమీక్ష

"నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

### 44 మందికి ఎస్డీసీలుగా పదోన్నతి

హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలి. పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి.

### అది బీసీల రిజర్వేషన్ల బిల్లు కాదు.. ముస్లిం రిజర్వేషన్ల బిల్లు : రామచందర్ రావు

మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి.." అని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్



ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా సీఎం రేవంత్ సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలని అభిప్రాయపడ్డారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ సంఘాల నేతలు.. పదోన్నతి కల్పించడంపై కృతజ్ఞతలు

# నేనే లేకపోతే భారత్-పాక్? యుద్ధంలో ఉండేవి'- మళ్లీ అదే పాట పాడిన డొనాల్డ్? ట్రంప్

భారత పార్లమెంటులో 'ఆపరేషన్ సిందూర్'పై వాడివేడిగా చర్చ జరుగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాత పాటే పాడారు. తానే గనుక సకాలంలో జోక్యం చేసుకోకపోతే, ఈపాటికి భారత్-పాక్?లు యుద్ధంలో ఉండేవని అన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో కలిసి స్కాట్లాండ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఆరు ప్రధాన యుద్ధాలను తాను నివారించినట్లు ట్రంప్? చెప్పుకున్నారు. "ప్రపంచవ్యాప్తంగా అనేక చోట్ల కాల్పుల విరమణలు కొనసాగుతున్నాయి. నేనే లేకుంటే ఈపాటికి 6 పెద్ద యుద్ధాలు జరుగుతూ ఉండేవి. ఇందులో భారత్- పాక్? ఘర్షణ అతిపెద్దది. ఎందుకంటే అవి రెండూ అణ్వస్త్ర దేశాలు. ఒకవేళ అణ్వాయుధాలు ప్రయోగించుకుంటే యుద్ధం విస్తరించడం, అణుధూళి వ్యాప్తి లాంటి దారుణ పరిస్థితులు నెలకొని ఉండేవి. ఆ ఇరుదేశాల నేతలు నాకు చాలా బాగా తెలుసు. యుద్ధం చేస్తే వారితో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోనని తేల్చి చెప్పాను. దీనితో భారత్?-పాక్?లు కాల్పుల విరమణకు అంగీకరించాయి."

**- డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు**

### ట్రంప్ వ్యాఖ్యలు నిజం కాదు!

భారత్- పాకిస్థాన్?ల మధ్య చెలరేగిన ఘర్షణలను తానే ఆపానంటూ ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో అమెరికా పాత్ర ఏమాత్రం లేదని భారత్ ఖండిస్తూ



వస్తోంది. పార్లమెంటులో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఇదే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. ఏప్రిల్ 22 నుంచి జూన్ 17 వరకు ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్‌ల మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రదాడికి గురైన దేశానికి, దాన్ని తిప్పికొట్టే హక్కు ఉంటుందని, భారత్ కూడా అదే పని చేసిందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు గట్టి సందేశం ఇవ్వాలనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశామని ఆయన లోక్‌సభలో పేర్కొన్నారు. భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణను కుదర్చడంలో డొనాల్డ్? ట్రంప్ ప్రమేయాన్ని ఆయన కొట్టిపారేశారు. భారత్-పాక్ మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం జరగలేదన్న ఆయన, అణ్వస్త్ర బ్లాక్ మెయిలింగ్‌కు భారత్ ఎప్పుడూ తలొగ్గదని వెల్లడించారు. దాడులు ఆపాలని మొదట పాకిస్థాన్? డీజీఎంవో నుంచి అభ్యర్థన వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

### ఆపరేషన్ సిందూర్ ముగియలేదు!

జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలో పాక్? ఉగ్రవాదులు చేసిన దాడిలో 25 మంది పర్యాటకులు సహా స్థానిక కశ్మీరీ ఒకరు మరణించారు. దీనితో భారత్? ఆపరేషన్ సిందూర్ చేపట్టి, పాక్?, పీఓకేల్లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసి వాటిని నేలమట్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో బహిరంగంగానే పాక్? అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలిసింది. అయినప్పటికీ సిగ్గు లేకుండా భారత్?పై పాక్ దాడులకు పాల్పడింది. దీనితో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగాయి. చివరికి భారత్? దెబ్బకు పాక్ తోక ముడిచి, సంధికి అంగీకరించింది. అయితే ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని భారత్ స్పష్టం చేసింది.

# ప్రజలకుమేఘన్న అభయ హస్తం



**జులై 29 అక్షర విజేత :** పెబ్బేరు మండలంతోమాలపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి బుచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు తెలవారుజామున స్వర్గస్తులయ్యారు ఇట్టి విషయం తెలుసుకున్న తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఎమ్మెల్యే మేఘరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మేఘరెడ్డి ఆదేశాల మేరకు తోమాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా మేఘన్న అభయహస్తం కింద 5000/-రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, మహాదేవయ్య,చంటి,మొగులన్నరంగన్న,రాముడు,గ్రామ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు,కొన్నింటి రాముడు,ఉమేష్ గౌడ్,శివకుమార్,.అశోక్ .అశోక్,శ్రీనివాస్ గౌడ్, విష్ణు,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన నాయకుని ఘనంగా జన్మదిన వేడుకలు





**జులై 29 అక్షర విజేత :** తాండూరు ఘనంగా బషీరాబాద్ మండల మాజీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్మదిన సందర్భంగా సోమవారం సాయంత్రం ఆర్బిఎల్ సీఈఓ సరళ శ్రీనివాస్ రెడ్డి దంపతులు నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.బొట్టు నర్సింలు మండల మాజీ ఎంపీపీ అజయ్ ప్రసాద్, మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## ఆర్ఎస్ఐబిఆర్ జనగామ జిల్లా కో -ఆర్డినేటర్ గా లకావత్ సమ్మయ్య

సమ్మయ్య ను అభినందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్





**జులై 29 అక్షర విజేత :** గోవా రాష్ట్రములోని గౌరవాడ్డో కలగూట్ పట్టణంలో జరిగిన డ్రీమ్స్ అచ్చివ్మెంట్స్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు జనగామ జిల్లా కో-ఆర్డినేటర్ గా తరీగొప్పుల మండలంలోని మాన్సింగ్ తండాకు చెందిన లకావత్ సమ్మయ్య ఎన్నికయ్యారు. గత 10 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తునటువంటి సామజిక సేవ కార్యమాలు, ప్రచారాలు, అవగాహన సదస్సులు, పలు కార్యక్రమాలు చేశారు. వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలలో పని చేస్తూ కన్స్యూమర్ రైట్స్, నిస్సహాయులకు, వయోవృద్దులకు కనీస అవసరాలు తీర్చేవారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భారతీయ జనత పార్టీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ కుమార్ ఆర్ఎస్ఐబిఆర్ డైరెక్టర్ హారిక, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ పవార్, సోషల్ జస్టిస్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ బోర్డు జాతీయ కో-ఆర్డినేటర్ కిషోర్ అమర్ కత్రి ఆయుష్మాన్, ఎఫ్.సి.ఐ ఖాది జాతీయ సభ్యులు సత్యనారాయణ ఆర్ఎస్ఐబిఆర్ జాతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరిక పల్లిలో నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు విరాళం అంద చేసిన సంఘ సేవకులు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.!!!



**జులై 29 అక్షర విజేత :** శివంపేట.శివపురం మండల కేంద్రంలోని ఉసిరిక పల్లిలో నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు విరాళం అందజేయగలరని శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను ఉసిరిక పల్లి గ్రామస్తులు కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో నిర్మిస్తున్న నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు తన సొంత నిధుల నుండి 25000 వేల రూపాయలను ఉసిరిక పల్లి బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు చేతుల మీదుగా అంబేద్కర్ సంఘానికి అందజేయించారు. ఈ సందర్భంగా పాప మహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలఅంబేద్కర్ అధ్యక్షులు నీరుడి కృష్ణ, గ్రామ అధ్యక్షులు పోతరాజు నరేందర్, వేణు కుమార్, బాలేష్, కుందనపల్లి కృష్ణ, సాదుల భాస్కర్ మరియు పబ్బమహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి చిత్రం వేసిన రామకోటి రామరాజు

అవాలతో శివలింగం, నాగదేవతల అపురూప చిత్రాలు

పండుగ పర్వదినాలలో ప్రత్యేక చిత్రాలను ఆవిష్కరిస్తున్న రామకోటి సంస్థ



**జులై 29 అక్షర విజేత :** హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతన ఆలోచనతో శివ లింగం నాగ దేవత చిత్రాలను అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి మంగళవారం రోజు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త. సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతు భక్తిశ్రద్దలతో మహిళలు ఉదయమే గుడికి వెళ్లి నాగదేవతకు పాలు పోసి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. శ్రావణమాసం ఆధ్యాత్మికతకు నిలయం అన్నారు. శ్రావణమాసం అంతా కూడా భగవన్నామ స్మరణలో గడపాలన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధి కేంద్రంలో పచ్చదనం పై ప్రత్యేక దృష్టి







**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయిన్ పల్లి లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చ్యుల్ డిసేబిలిటీస్ లో ఇస్మాయిలీ కమ్యూనిటీ ఆధ్వర్యంలోని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు వారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అగా ఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు వారు నిపిడ్ వారితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈ స్వచ్ఛంద సంస్థ వారు చేపట్టడం అభినందనీయమని, దివ్యాంగులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న ఈ సంస్థలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. తాను కూడా సొంతంగా మరియు ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించి దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# పామ్ ఆయిల్ వంటలు సాగు చేస్తూ ఆర్థికంగా బలపడాలి









రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**జులై 29 అక్షర విజేత :** పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు.మంగళవారం వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు.పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలు ఇవ్వడంతో పాటు డ్రిప్ పరికరాలను అందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అదేవిధంగా మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక దిగుబడి వచ్చే విత్తనాలను రైతులకు అందించాలని మంత్రి సూచించారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలుపరుస్తున్నామని, త్వరలోనే పంటల బీమా ను కూడా వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రైతుల కష్టాలు తీర్చడానికి భూ భారతి తీసుకువచ్చని ఆయన అన్నారు. మన వికారాబాద్ జిల్లాలో మంచి సారవంతమైన భూములు ఉన్నాయని, ఆయిల్ ఫాం పంటకు అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. వరి పంటకు అవసరమైన ఒక్క ఎకరం నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ ఫాం తోటలను సాగు చేయవచ్చని, నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు 50 వేల 918 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని ఆయన తెలిపారు.ఆయిల్ ఫాం మొక్కలను ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని ఆయన అన్నారు. దొంగల భయం, కోతుల బెడద, చీడపీడలు బాధ ఉండదని ఆయన అన్నారు.ఆయిల్ ఫాం గెలలను ఫ్యాక్టరీ వాళ్ళే డైరెక్ట్ గా కొనుగోలు చేస్తారు కాబట్టి మార్కెటింగ్ ఇబ్బందులు కూడా ఉండవని సభాపతి తెలిపారు. మన దేశం ఏడాదికి లక్ష కోట్ల విలువైన ఆయిల్ ఫాం ను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటుందని కాబట్టి మన దగ్గర ఎప్పటికీ డిమాండ్ ఉంటుందని ఆయన అన్నారు. ఆయిల్ ఫాం తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని , ఆయిల్ ఫాం తోటల సాగుకు ఆసక్తి ఉన్న రైతులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని సభాపతి అన్నారు.గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని,ప్రాణహిత- చేవెళ్ల మరియు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల పథకం ద్వారా వచ్చే అయిదేళ్ళలో మన ప్రాంతానికి సాగు నీరు తెస్తానని సభాపతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ హష్మీన్ భాష, డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ , జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ప్రణామ్ పుడమికి పునరుజ్జీవనం ఇచ్చేనా?






**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది ,మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే ౨ ప్రధానమంత్రి ప్రణామ్ పథకం.

**ఆరంభం మరియు లక్ష్యాలు:**

2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. దీని పూర్తి రూపం ౨ ప్రమోషన్ ఆఫ్ ఆల్టర్నేట్ న్యూట్రియెంట్స్ ఫర్ అగ్రికల్చర్ మేనేజ్మెంట్ . ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది: రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం. సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ౖప్రోత్సహించడం. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు,దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరువుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది.

**బహుమతి విధానమే ప్రత్యేకత:**

ఈ పథకంలో ముఖ్యమైన అంశం ౨ ఇన్సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్గా ఇస్తుంది అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, 30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగించవచ్చు. అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి. ఇప్పటి వరకు పురోగతి ఎలా ఉంది? 2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రణామ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500/టన్నుకు ప్రోత్సాహకం 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటాయించబడ్డాయి యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరియా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు. పథకం అమలులో సవాళ్లు? ప్రనామ్ పథకం లక్ష్యాలుం మంచి ఉద్దేశంతో రూపుదిద్దుకున్నవే. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి: అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించగలవా?బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మకం ఏర్పడిందా?అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని దేశీయంగా తగ్గించగలమా? ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు.

**ఈ పథకం విజయవంతం కావాలంటే:**

రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి,రైతులకు ప్రత్యక్ష లాభం కనబడేలా వినియోగం, అవగాహన పెరగాలి. రైతు శిక్షణ కేంద్రాలు, డెమో ప్రాజెక్టులు ఏర్పడాలి. ఐ ఫ్ ఎం స్, ఈ - ఫ్ ఎం స్ వంటి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు సమర్థవంతంగా అమలు కావాలి. రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యూనివర్సిటీలను భాగస్వాములుగా మార్చాలి ఈ పథకం సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పునరుజ్జీవానికి ఊపిరినిస్తుంది. ఇది ఎరువులపై ఆధారపడే వ్యవసాయం నుంచి స్వయం సమృద్ధ వ్యవస్థల వైపు భారత వ్యవసాయం అడుగులు వేయడానికి అవకాశంగా మారాలి. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు ప్రకృతితో మానవుడి పునఃసంబంధానికి సంకేతం. దీని వలన రైతుకు మేలు జరుగుతుంది ,భూమి షా భవిష్యత్తు తరాలకి ఆరోగ్యం లభిస్తుంది. మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం ఉంటుందనే వాస్తవాన్ని విస్మరించవద్దు.జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# శ్వేత ఐలమ్మకు మహిళ కమిషన్ సభ్యురాలుగా బాధ్యతలు అప్పగించాలి

ప్రకటించారు పదవిని ఇవ్వడం మర్చిపోయారు

తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ

కుటుంబాన్ని అగౌరవపరిచిన ప్రభుత్వం

గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు

రాచమల్ల ఎల్లేష్.



**జులై 29 అక్షర విజేత :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించడమే కాకుండా వారిని సమాజంలో అగౌరవ పరిచే విధంగా వ్యవహరిస్తుందని గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం సాయుధ పోరాటం జరిపి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన చాకలి ఐలమ్మ ను కాంగ్రెస్ ప్రభుత్వం అగౌరపరిచిందని విమర్శించారు. గత పది నెలల క్రితం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతి కళామందిరం వేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ ముని మనవరాలు శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పదవిని నియమిస్తున్నట్టు ప్రకటించారని పేర్కొన్నారు. అయితే పదవిని ప్రకటించి 10 నెలలు గడుస్తున్నప్పటికీ దానికి సంబంధించిన జీవోను ఇవ్వడం విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు సముచితమైన స్థానాన్ని ఇచ్చి సత్కరించుకుంటామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ‘ రేవు దాటిన తర్వాత తెప్ప తగిలేసిన ‘ విధంగా ఉందని మండిపడ్డారు. కాగా రజక జాతి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న షాద్ నగర్ ఎమ్మెల్యే ఇప్పటివరకు రజకులకు అమలు చేసిన పథకాలు ఏమిటో చెప్పాలని సవాల్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అవగతమవుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించి రజకుల సంక్షేమానికి పాటుపడాలని ఆయన కోరారు.

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం పెండింగ్ అభివృద్ధి పనులకు బూస్ట్



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు హాజరై, తమ తమ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ బోయిన్ చెరువులో గుర్రపు డెక్క విరిగిపోవడం వల్ల దోమల ఉత్పత్తి పెరిగిందని,వెంటనే డెక్కను తొలగించాలని కోరారు. అలాగే చెరువు కట్టపై సుందరీకరణ పనులు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేస్తూ వాటిని వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని, డ్యామేజ్ అయిన సీసీ రోడ్లను తిరిగి వేయాల్సిన అవసరం ఉందని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ, ఎస్.ఎన్.డి.పి ఇతర సంబంధిత శాఖల అధికారులు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, డివిజన్ సెక్రటరీ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధే నా లక్ష్యం ఎమ్మెల్యే గణేష్





**జులై 29 అక్షర విజేత :** కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు. బోయిన్‌పల్లి పరిధిలోని మర్రి రామ్ రెడ్డి కాలనీ, ఓల్డ్ సీతారాంపురం, పద్మశాలి కాలనీ, రామన్నకుంట చెరువు తదితర 15 కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ అత్యవసరంగా మారిందనీ అన్నారు. గత ప్రభుత్వాలు అభివృద్ధిని కేవలం శిలాఫలకాలకే పరిమితం చేశాయని చెప్పారు. కానీ మన ప్రభుత్వం 303 కోట్ల రూపాయల నిధులను కంటోన్మెంట్ బోర్డుకు కేటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేశారనీ తెలిపారు. కేంద్రానికి వెళ్లాల్సిన పరిహార నిధులను కంటోన్మెంట్ బోర్డుకే మళ్ళించేందుకు తీసుకున్న చర్యలను వివరించిన ఆయన, ఈ నిధులతో నాలాలు, డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మాణానికి పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. అలాగే, నేను మాటలకే పరిమితమయ్యే నాయకుడిని కాదు, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను నాలో ఉంచిన ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాలనీల ప్రతినిధులు సంపత్ కుమార్ రెడ్డి, చెన్నకేశవులు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.

పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలి.

ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలి.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై మున్సిపల్ కమీషనర్ లు దృష్టి పెట్టాలి.

జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

ఐటిఐ, ఏటిసి ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుధ్య నిర్వహణ, పెట్రోల్ పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్.

**జులై 29 అక్షర విజేత :** ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మంగళవారం ఐటిఐ ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుద్ధ్య నిర్వహణ, పెట్రోలు పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, రఘునాథపాలెం, మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ, ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ, మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి, వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సుల్లో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం, రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డి.ఆర్.డి.ఓ. ను ఆదేశించారు. అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు.



ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసంంరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు.మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు, అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీఓ నరసింహా రావు, అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి







ప్రజల సహకారంతోనే పరకాల పట్టణ అభివృద్ధి సాధ్యం,గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైంది

మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

పరకాల మున్సిపాలిటీ పరిధిలో జెసిబి, స్వచ ఆటోలను ప్రారంభించిన పరకాల ఎంఎల్ఏ రేవూరి

**జులై 29 అక్షర విజేత :** పరకాల/హన్మకొండ మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణం నందు ఒక జె సి బి,6 స్వచ ఆటోలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను అధికారులతో కలిసి సందర్శించారు.అనంతరం మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాల సందర్శన స్టాల్ ను పరిశీలించారు. అంతకముందు వన మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైంది అని అన్నారు.పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నానన్నారు. పరకాలలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేయబోతున్నామని, త్వరలో సెట్విన్ రాబోతుందని అన్నారు.టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో డిపిఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే నలభై కోట్లతో డ్రైనేజీ, దాదాపు 11 కోట్లతో రోడ్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు పరిశుభ్రత పాటించి పారిశుద్ధ్యంను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలన్నారు. పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడంలో ప్రజలు సహకరించాలని అన్నారు.గత పాలకుల మోసపూరిత మాటలతో పరకాల పట్టణం వెనుకబడిందన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

# విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం







ప్రభుత్వం స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**జులై 29 అక్షర విజేత :** గణపురం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ జ్యోతిబాపూలే, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల, బీసీ బాలికల వసతిగృహం, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. మొదట గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్యలడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బీసీ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, భోజనం మెనూ వివరాలను గండ్ర దంపతులు ఆర తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మధ్యాహ్న భోజనం సరిగా లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లుపనిచేయకపోవడంతో ముఖ్యంగా 200 మందికి పైగా ఉన్న విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ఒకే చోట రెండు శిలాఫలకాలు వేసిన స్థానిక ఎమ్మెల్యే కనీసం పాఠశాలలో మౌలికవసతులుకల్పించకపోవడం దారుణమన్నారు. బాలుర మరుగుదొడ్లకు కనీసం తలుపులు కూడా లేవనివిద్యార్థినివిద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు.ఎమ్మెల్యే సొంత మండలంలోనే ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. గత వారం తమ పార్టీ నాయకులు మోడల్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల పరిస్థితి పై ఆరా తీశారని స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదని దీంతో తామే మోడల్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎంతో అధ్వానంగా ఉన్నాయని పేద విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పాఠశాలల కాంప్లెక్స్ కు వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించుకోలేదని అన్నారు. రోడ్డుకు శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నాపనులుప్రారంభించలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మోడల్ పాఠశాల మరుగుదొడ్లపై స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తామే మరమ్మతులు చేపడతామని గండ్ర దంపతులు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ వివరాలు అడిగితెలుసుకున్నారు. గణపురం ఆస్పత్రిని 24 గంటల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని అదనంగా వైద్యులను సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ మండల





అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పీ ఏసిఎస్ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య కర్కపల్లి మాజీ సర్పంచి పెంచాల రవీందర్, మాజీ ఎంపీటీసీ మందల అశోక్ రెడ్డి కొండాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం ఓధాకర్ రామంచ భద్రయ్య, ఆకులతిరుపతి,శ్రీపెల్లిరామణాచారి,పాసికంటి రామకృష్ణ చాడా క్రిష్ణ స్వామి, హఫీజ్ , మంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఫార్మసీ అకాడమిక్స్ లో గోల్డ్ మెడల్ పొందిన కుమ్మరి క్రాంతి కుమార్

సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**జులై 29 అక్షర విజేత :** గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బి ఫార్మసీ అకాడమిక్స్ లో గోల్డ్ మెడల్ పొందిన దళిత బిడ్డ కుమ్మరి క్రాంతి కుమార్ నుఅంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలోఘనంగా సన్మానించడం జరిగింది. సీతారాంపురం గ్రామానికి చెందిన ఎస్సీ దళిత కుటుంబం వ్యవసాయ కూలి పనిచేసుకునేకుమ్మరి స్వరాజ్యం రవి ల కుమారుడు కుమ్మరి క్రాంతి కుమార్ హనుమకొండ లోని విద్యానగర్ లో గల సైంట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కాలేజీలో 27వ గ్రాడ్యుయేట్ బి ఫార్మసీ విద్యార్థి కుమ్మరి క్రాంతి కుమార్ బి ఫార్మసీ అకాడమిక్స్ లో గోల్డ్ మెడల్ జిపి ఏటి లో ఆల్ ఇండియా ఏఐఆర్ 9357ర్యాంక్ సాధించాడు. భారతరత్న రాజ్యాంగని ర్మాతబాబాసాహెబ అంబేద్కర్ రాజ్యాంగం రాసి ప్రతి ఒక్కరూ చదువుకోవాలని హక్కులు కల్పించి పేదవారైనా దళితులకు చదివే ఆయుధంగా మలుచుకొని



గొప్ప గొప్ప చదువులు చదివి తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని రాజ్యాంగంలో హక్కులు కల్పించారని కూలి చేసుకుంటే గాని పూట గడవని స్థితి లో ఉండితనకుమారునికష్టపడిచదివించినతల్లిదండ్రులను అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో క్రాంతి కుమార్ ను వారి తల్లిదండ్రులను శాలువాతోఘనంగాసన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు కట్ల శంకరయ్య,



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుమూల ఎల్ల స్వామి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పీట్ల రంజిత్,ఎడ్ల సదానందం, రత్నం రామకృష్ణ, ఈర్లసారయ్య,ఇనుముల రాజు, గుర్రం భద్రయ్య, రామంచ కిరణ్,ఎలుక పెళ్లి రాజు, రామంచ మధుకర్,ఎలకపల్లి సుమన్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణలో యూరియా పంపిణి





**జులై 29 అక్షర విజేత :** గజ్వేల్ మండలంలో ని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాలతో ఏ డి ఏ బాబు నాయక్ ఏ ఓ నాగరాజు లు యూరియా పంపిణి చేయడం జరిగింది.యూరియా ప్రతి రైతుకు అందించాలనే ఉద్దేశంతో ఎకరాకు 1 బస్తా లేదా రైతుకు 2 బస్తాలు ఇవ్వడం జరిగింది.ఉదయం వచ్చిన ప్రతి రైతుకు టోకెన్ ఇవ్వడం జరిగింది. అందరికి యూరియా ఇవ్వడం జరిగింది.ఏ రైతు యూరియా తీసుకోకుండ వెళ్ళలేదు యూరియా కావలసిన ప్రతి రైతు తప్పనిసరిగా పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు తీసుకొని రాగలరు. మంగళవారం రోజు ఆగ్రోస్ లో 20.34, డి సి ఎం ఎస్ ప్రజ్ఞాపూర్ లో 14.31 డి సి ఎం ఎస్ జాలిగామలో 13.23 మరియు డి సి ఎం ఎస్ బంగ్లావేంకటాపూర్ 7.56 టన్నుల యూరియా పంపిణికి ఉంచడం జరిగింది. హెచ్ ఏ సి ఏ 3 లో 25.2 టన్నుల యూరియా రేపు పంపిణికి సిద్ధంగా ఉన్నది. రోజు వారీగా యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుంది కావున రైతులు ఎవరు యూరియా దొరకదు అని అపోహ పడవద్దు అవసరం ఉన్న మేరకే తీసుకోవాలని రైతులను కోరడం జరిగింది.

# ఏడుపాయల వనదుర్గాదేవి సేవలో ఆర్టీఐ కార్యదర్శులు




**జులై 29 అక్షర విజేత :** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కుచట్టం కార్యదర్శులు మంగళవారం శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్టీఐ కార్యదర్శి రాములు, డిప్యూటీ కార్యదర్శి ప్రమీల, సభ్యులు ఉదయం ఏడుపాయలకు రాగా, వారికి ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. అర్చకులు శంకరశర్మ, పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,ఆర్టీఐ అధికారులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి, సూర్య శ్రీనివాస్,సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడిలో నాగవీధిలోని నాగన్న గుడిలో నాగుల పంచమి వేడుకలు







**జులై 29 అక్షర విజేత :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల ఆలయం శ్రీ నాగ లింగేశ్వరస్వామి రెడ్డిగుడి దేవాలయం వద్దశ్రావణ మాసంనాగుల పంచమిసందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిధంగా నాగవీధిలో నాగేంద్ర స్వామి ఆలయం నాగన్న గుడి లో నాగుల పంచమి వేడుకలలో మహిళా భక్తులు అధిక పాల్గొని నాగన్న స్వామికి పుట్టలో పాలు పోసి నాగన్న స్వామి నిభక్తులు దర్శించుకున్నారు.నాగ పంచమి సందర్భంగా నాగేంద్రస్వామి ంకిభక్తులుపాలు,పువ్వులు,కొబ్బరికాయలతో పూజలు చేసి తమ కుటుంబం ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో నాగుల పంచమి వేడుకలు





**జులై 29 అక్షర విజేత :** బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ నాగమ్మ రూపంలో విశేషంగా భక్తులకు దర్శనమిచ్చింది.గుడిలో శ్రావణమాసం మొదటి మంగళవారం నాగుల పంచమి సందర్భంగా మహిళా భక్తులు అశేషంగా వచ్చి పుట్టకు నాగదేవతకు పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈరోజు పుట్టలో పాములకు పాలు పోయడం వల్ల, నాగదేవతలను దర్శించుకోవడం వల్ల,సర్ప దోషాలు అన్ని తొలిపోతాయని చాలామంది నమ్ముతారు.మరోవైపు పంటలను నాశనం చేసే వాటిని సంహరించి అన్నదాతలకు ఎంతగానో సహాయపడే నాగజాతి అంతరించి పోకుండా రక్షించుకోవచ్చుని, తమ కోరికలన్నీ నెరవేరుతాయని చాలామంది భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అర్చకులు మారుపాక శ్యాంప్రసాద్ మరియు పరిసర కాలనీ భక్తులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**జులై 29 అక్షర విజేత :** మరిపెడ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) గుండెపుడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో అనేకమంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండెపుడి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరబోయిన ఉప్పలయ్య, వడ్లకొండ బాబు, ఓర ఉప్పలయ్య, పులుసు మల్లేశం, పెద్దపులి శ్రీను, బలరామ చారి,బోడపట్ల యాకస్వామి, నాగేంద్ర చారి, రేఖా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్‌కు పార్టీ శ్రేణుల శుభాకాంక్షలు



**జులై 29 అక్షర విజేత :** తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ జన్మదినాన్ని మంగళవారం బౌద్ధనగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగె ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, నాయకురాళ్లు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీనివాస్ సుదీర్ఘ ఆయురారోగ్యాలు, రాజకీయ ప్రగతి కోసం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వెంకటస్వామి, పొట్టిశ్రీను, చంద్రమోహన్, మురళికృష్ణ, చిరంజీవి రాజు, శేషిరెఖ, కట్టా రాములు, శ్రీను యాదవ్, దేవేందర్, రాజు, శంకర్, సుధాకర్, డెంటల్ ప్రవీణ్, సాయిరాం, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు





**జులై 29 అక్షర విజేత :** మండలంలోని ఏర్గట్ల, గుమ్మిర్యాల్, నాగేంద్రనగర్, తాళ్ళ రాంపూర్ తదితర గ్రామంలో నాగుల పంచమి వేడుకలను సంప్రదాయంగా ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అత్యంత భక్తశ్రద్ధలతో నాగేంద్రుని పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు మొక్కుకున్నారు. ఇంటిల్లపాదిని చల్లగా చూడు నాగేంద్ర అంటూ ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం ప్రకారం మహిళా సోదరీమణులు ఇంటి వద్ద పాలతో సోదరుల కళ్ళు కడిగి, కట్నకానుకలు స్వీకరించి ఒకరి నొకరు స్వీట్ లు తినిపించుకున్నారు. మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో నాగుల చవితి పండగ ఘనంగా నిర్వహించారు.

# ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.

పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలి.

ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలి.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై మున్సిపల్ కమీషనర్ లు దృష్టి పెట్టాలి.

జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

ఐటిఐ, ఏటిసి ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుధ్య నిర్వహణ, పెట్రోల్ పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్.



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మంగళవారం ఐటిఐ ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుద్ధ్య నిర్వహణ, పెట్రోలు పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, రఘునాథపాలెం, మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ, ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ, మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి, వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సుల్లో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం, రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డి.ఆర్.డి.ఓ. ను ఆదేశించారు. అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు.మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు, అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీఓ నరసింహా రావు, అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి 31న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**జులై 29 అక్షర విజేత :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని 12 గంటలుపని వ్యతిరేకించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, జూలై 31న ఆర్మూర్ లొ ఏ ఎల్ ఒ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టియూ సిఐ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సముక్త జిల్లా ఉపాధ్యక్షురాలు సతేమ్మ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఏర్గట్ల మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి, జి కిషన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్గట్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మాస్ లైన్ జిల్లా నాయకులు జి.కిషన్ మాట్లాడుతూలి దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈ ఎస్ ఐ పి ఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగామణి, రాజమణి, గంగన్న, భూమన్న, సాయమ్మ, రాజారాం, నాగభూషణం, గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## పెద్ద పీపల్ చెట్టును రక్షించిన ట్రాఫిక్ శాఖ గ్రీన్ హెరిటేజ్‌కు చొరవగా ముందడుగు





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పర్యావరణ పరిరక్షణకు నిబద్ధతగా సికింద్రాబాద్ ట్రాఫిక్ శాఖ మరో ప్రయోజనకర చర్యకు శ్రీకారం చుట్టింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ గేట్ వద్ద ఉన్న అనేక ఏళ్ల చరిత్ర కలిగిన పెద్ద పీపల్ చెట్టు రైల్వే అభివృద్ధి పనుల కారణంగా హానికి గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, ట్రాఫిక్-1 నార్త్ జోన్ సిబ్బంది ఆధ్వర్యంలో, సంబంధిత అధికారుల అనుమతితో మరియు రైల్వే అధికారుల సహకారంతో, ఈ చెట్టును విజయవంతంగా మహబూబ్ కాలేజ్ ఆవరణలోకి మార్చి రక్షించారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు మాట్లాడుతూ, పచ్చదనం కాపాడటమే కాదు, నగర చరిత్రను కూడా రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ అన్నారు. ఈ చెట్టు స్థానాంతరం ద్వారా గ్రీన్ హెరిటేజ్‌ను పరిరక్షించగలిగినందుకు గర్వంగా ఉందనీ చెప్పారు. భవిష్యత్తులో కూడా చెట్టు పెరుగుదలపై పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక,సంస్థాగత ఎన్నికల రివ్యూలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ క్యాంపు కార్యాలయంలో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక,సంస్థాగత ఎన్నికల రివ్యూ సమావేశంలో ముఖ్య అతిథిగా మీనాక్షి నటరాజన్ లతో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొదెం వీరయ్య, ఏ ఐ సి సి కార్యదర్శి ఇంచార్జి విశ్వనాథ్ , సి డబ్ల్యూ సి శాశ్వత ఆహ్వానితులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి చల్లా వంశీచంద్ రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజి శాసనమండలి సభ్యులు,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు టి పి సి సి ప్రధాన కార్యదర్శులు పాలేరు, ఖమ్మం, మధిర, వైరా,సత్తుపల్లి నియోజక వర్గాల ఇంచార్జిలు చక్కిలం రాజేశ్వరరావు, దైదా రవీందర్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి దయానంద్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ సూర్యకుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆరె కటిక జిల్లా సంఘ అధ్యక్షునిగా న్యామతాబాద్ రవీందర్ ప్యానెల్ గెలుపు




**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** నిజామాబాద్ జిల్లా ఆరె కటిక జిల్లా సంఘ అధ్యక్షునిగా న్యామతాబాద్ రవీందర్ ప్యానెల్ గెలుపొందారు. మంగళవారం నిజామాబాద్ ఆరె కటిక సంఘం ఎన్నికలు నగర సంఘంలో ఓటింగ్ పద్ధతి ప్రకారం ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మండలాల నుండి ఓటర్లు వచ్చి వారి యొక్క ఓట్లను సద్వినియోగం చేసుకోవడం జరిగింది. మొత్తం 121 ఓట్లకు గాను 119 ఓట్లు పోలయినాయి. గెలుపొందిన న్యామ్ తాబాద్ రవీందర్ ప్యానెల్ కు 79 ఓట్లు వచ్చాయి. ఓడిపోయిన మోహన్ 40 ఓట్లు రావడం జరిగింది. 39 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. అధ్యక్షులుగా న్యాయంతాబాద్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల్ కార్ మోహన్, కోశాధికారిగా వాంకర్ శ్రీనివాస్, గెలుపొందినట్లు ఎన్నికల అధికారి బిల్లి. హుస్సేన్ అధికారికంగా ప్రకటించడం జరిగింది.

## భక్తి శద్దలతో నాగేంద్రునికి ప్రత్యేక పూజలు

పలు ఆలయాల్లో భక్తులతో కిటకిట

నాగేంద్రస్వామి ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ వీక్లీ బజార్ బోయి గల్లీలోని శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిగల్లీ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించి, సంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ పండుగ సంప్రదాయాలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్దలతో జరుపుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాల పునరుద్ధరణ జరుగుతుందని, హిందూ ధర్మం యొక్క ఖ్యాతి ప్రపంచదేశాల వరకు మారు మ్రోగుతుంది అన్నారు. నాగేంద్రుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో,సమాజంలో శాంతి, సమృద్ధి కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, పూజ కార్యక్రమాలను శ్రద్ధతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రమోటర్ పుట్టిన రోజు వేడుకలు



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రమోటర్,46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు మేకల అశోక్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగినవి. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మేకల అశోక్ సోషల్ మీడియాలో చాలా బాగా పనిచేస్తారని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో బాగా పనిచేస్తారని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా తను నిలుస్తున్నాడని తాను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో పార్టీ పరంగా కూడా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఓపిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య నగర్ కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ అల్లే సాయి కిరణ్ ,46 48 డివిజన్ల అధ్యక్షులు షేక్ రజ్జి, భోజడ్ల సత్యనారాయణ 46 48 డివిజన్ల బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, ఎడపల్లి రామకృష్ణ,, మరాటి వీరేష్ ఆరూరి నరేష్ జహీర్ వేచిని రామకృష్ణ, గొడుగు మలుసూర్ శివ సారంగపాణి ఉపేందర్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## నరకంగా మారిన బైపాస్ రోడ్డు ప్రయాణం.

గుంతల మయంగా మారిన రోడ్డులో ప్రయాణికులకు ప్రమాదాలు.

ప్రభుత్వం వెంటనే ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని స్థానిక ప్రజల డిమాండ్.







**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బైపాస్ రోడ్డు అధ్వానమైన పరిస్థితి, వాహనదారులకు ప్రయాణం నరకంగా మారింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రం మీదుగా రాష్ట్ర ప్రధాన రహదారిలో ఒకటైన నాగార్జునసాగర్ హైవే పై హైదరాబాద్ నగరానికి కృష్ణ జలాలను తరలించేందుకు ఇబ్రహీంపట్నం నుండి కోహెడ ఎక్స్ రోడ్ వరకు నాడు బైపాస్ రోడ్డు వేయడం జరిగింది. ఈ రోడ్డు నాగార్జునసాగర్ హైవే, మంచాల రోడ్, రాయపోల్ రోడ్డు, నాగన్ పల్లి రోడ్డు, గోశాల రోడ్, టెక్స్టైల్ పార్క్ రోడ్డు, శేరిగూడ, చింతపల్లి గూడ, కోహెడ రోడ్డు లను లింక్ చేస్తూ పోవడంతో ఈ మార్గంలో ప్రతి నిత్యం వందలాదిమంది ప్రయాణిస్తుంటారు. ముఖ్యంగా సాగర్ రహదారి నుండి నాగన్ పల్లి రోడ్ వరకు వర్షాలకు గుంతలుగా మారడంతో నిత్యం ఈ మార్గం గుండా ప్రయాణించే ఉద్యోగులు, వ్యాపారులు, అక్టోపస్, ఇతర సంస్థలు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో బురదలో ద్విచక్ర వాహనా దారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. బైపాస్ రోడ్డు అంటేనే భయపడుతున్న ప్రయాణికులు. బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బైపాస్ రోడ్డు కొన్ని సంవత్సరాలుగా చెత్తాచెదారం, మురికి నీరు రోడ్డుపై రావడం వల్ల గుంతల మాయంగా మారింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం బురదమయంగా మారి రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండా ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. కాబట్టి ప్రభుత్వం ప్రయాణికుల ఇక్కట్లను గుర్తించి చొరవ తీసుకొని ఈ రోడ్డుని వెంటనే నిర్మించాలని ముత్యాల మహేందర్ డిమాండ్ చేశారు. [06:17, 29/7/2025] +91 99639 31634: బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్.

## డిసిసిబి ఆధ్వర్యంలో మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

పాపన్నపేట డిసిసిబి మేనేజర్ జాదవ్ కిషన్



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** రైతులతో పాటు అన్ని వర్గాల వారికి వివిధ రకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాపన్నపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ జాదవ్ కిషన్ పేర్కొన్నారు. పాపన్నపేట డిసిసిబి బ్యాంకు ఆధ్వర్యంలో ఆయన మంగళవారం మండల పరిధిలోని మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే కలిగే లాభాలపై వివరించారు. అదే విధంగా మహిళ సంఘాలకు 20లక్షల రుణాలు అందజేసినట్లు వెల్లడించారు. బంగారు ఆభరణాలపై ఇతర బ్యాంకుల కన్నా తక్కవ వడ్డీకే ఋణం అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ బ్యాంకులో రైతులకు అన్ని రకాల లోన్లతో పాటు విద్యార్థులకు స్వదేశీ,విదేశీ విద్య,వాహన ఋణాలు, అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తమ బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాపురెడ్డి, సాయినాథ్ రావు, బ్యాంకు సిబ్బంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## " ఘనంగా మహిళా శక్తి సంబరాలు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ "

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్









**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కామారెడ్డి జిల్లా, దోమకొండ మండల కేంద్రంలో ఇందిర మహిళా శక్తి సంబరాలు కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ఆలీ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందించడమే ఆశయమని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలను అందించే ప్రభుత్వం ఆహార భద్రతలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, రేషన్ కార్డు ఆహార భ%

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏడిఏ విజయ చంద్ర



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఎర్రుపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామాలైన రాజుపాలెం, బనిగండ్లపాడు, ఎర్రుపాలెం వ్యవసాయ ఎరువుల దుకాణాలను మధిర ఏడిఏ విజయ్ చంద్ర స్థానిక ఏవో సాయి శివ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు చేపట్టారు. రైతులెవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండలంలో నేటి వరకు 160 టన్నుల యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. డీలర్ల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్లను పరిశీలించారు. ప్రతిరోజు స్టార్ట్ బోర్డు తప్పనిసరిగా అప్డేట్ చేయాలని,అదేవిధంగా రిజిస్టార్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే ఎరువులు అమ్మాలని దాని ధిక్కరించి అధిక ధరలకు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసులు దుకాణాలు మరియు కోళ్ల ఫారాలను తనిఖీలు చేసి టపాసులు తయారీ,లోకోళ్ల ఫారాల్లో యూరియా నిషేధమని తెలిపారు కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ..బండారు నరసింహారావు



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియని ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి నరసింహారావు స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను ఆయా అధికారుల సమక్షంలో బండారు లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఇది నిరంతర ప్రక్రియ అని మీ సమీపంలోని మీసేవ కేంద్రాలవద్దకు వెళ్లి ఆన్లైన్ చేసుకోవాలని తగు సూచనలు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, విద్యుత్తు ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో రేషన్ కార్డులు మంజూరు చేసిన శుభ సమయాన చొప్పకట్ల పాలెం గ్రామ ప్రజలు భట్టికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఎస్ఓ చందన్ కుమార్ ,డిటి సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు,మండల తాసిల్దార్ మన్నే ఉషా శారద,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి,క్లస్టర్ ఇంచార్జి శీలం వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు (భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోస్తున్న ఆడపడుచులు)





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆకాశవాణి రేడియో కేంద్రం ప్రాంగణం మరియు జడ్పీ క్వార్టర్స్ లో గల నాగుపాము పుట్టలో, శ్రావణమాసం మొదటి మంగళవారం నాగుల పంచమి సందర్భంగా మహిళా భక్తులు అశేషంగా వచ్చి పుట్టకు నాగదేవతకు పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈరోజు పుట్టలో పాములకు పాలు పోయడం వల్ల, నాగదేవతలను దర్శించుకోవడం వల్ల,సర్ప దోషాలు అన్ని తొలిపోతాయని చాలామంది నమ్ముతారు.మరోవైపు పంటలను నాశనం చేసే వాటిని సంహరించి అన్నదాతలకు ఎంతగానో సహాయపడే నాగజాతి అంతరించి పోకుండా రక్షించుకోవచ్చని, తమ కోరికలన్నీ నెరవేరుతాయని చాలామంది భక్తుల విశ్వాసం. సంజయ్ నగర్ కాలనీవాసులు మరియు విద్యానగర్ పరిసర కాలనీ భక్తులు పాల్గొన్నారు.

# నాయకులు ప్రభుత్వఅధికారులు ఒక కుటుంబంగా ఉంటూ అభివృద్ధి చేస్తూ ముందుకు సాగాలి









## అభివృద్ధి పనులపై అలసత్వం వద్దు

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** వైద్య ఆరోగ్య, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, తాగు సాగునీరు, ఎరువులు విత్తనాలు, వ్యవసాయం, శిశు మహిళా సంక్షేమం. పరిశుభ్రత పచ్చదనం (వన మహోత్సవం), ఇతర అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన ఇన్చార్జి మంత్రి డి.అనసూయ ( సీతక్క) ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాదులు సోకకుండా కఠినమైన చర్యలు తీసుకుని జిల్లాలో ఎక్కడైనా అంటువ్యాధులు సోకితే వెంటనే అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి ప్రజలకు సూచన సలహాలు చేయాలని, వర్ష కాలంలో అంటువ్యాధులు సోకాకుండా తాగునీటి కొరత ఏర్పడకుండా వాటర్ ట్యాంక్ లు శుద్ధిచేసి డ్రైనేజీలు వెంట వెంటనే క్లీన్ చేస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా వ్యాధులు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహణ పై చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంద్రమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక అందేల చూడాలని. ఇంద్రమ్మ ఇండ్లకు ఏమైనా టెక్నికల్ ఇబ్బందులు ఉంటే వెంటనే స్పందించి వాటిని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులు మంజూరై ఆరునెలలు గడుస్తున్నా పనులు సక్రమంగా జరగడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.పలు అభివృద్ధి పనులపై మంజూరైన టెండర్ల వివరాలను తెలపాలన్నారు. నిధుల వివరాలు వాటి పురోగతిని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే తొందరగా పూర్తి చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పై తీవ్రమైన చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు గోదావరి జలాలు అమృత్ 1 అమృత్ - 2 పారిశుధ్యం, రోడ్ డ్రైనేజ్, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి భవనాలను త్వరలో నిర్మిస్తామని,శిశు మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. డ్వాక్రా మహిళలు జీవిత బీమా చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఇంద్రమ్మ ఇండ్లకు ఉచిత ఇసుకన సరఫరా చేయాలని దాని సరైన పద్ధతిలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎవరికి ఇబ్బంది రాకుండా రవాణా చేయాలన్నారు. వ్యవసాయానికి విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాలి






## రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. "తెలంగాణ ఆదివాసి గిరిజన" కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం నిజామాబాద్ పట్టణంలోని హరిత హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్. బెల్లయ్య నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ జల్ - జమీన్ - జంగిల్ ( నీరు,అటవీ, భూ వనరులు) పై గిరిజన హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది. సహజ వనరులపై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారు. ప్రధానిగా రాహుల్ గాంధీ చూడాలని మనందరి కల అని, ఈ కల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కోరారు. ప్రజల ఆక్రందన, ఆవేదనను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యమని అన్నారు. గిరిజనుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని, పెట్టుబడి దారుల లబ్ధి కోసం మోదీ ప్రభుత్వం గిరిజనుల హక్కులను లాక్కోవడానికి కుట్ర పన్నుతోందని అన్నారు. బీజేపీ ఇప్పటికీ మతం పేరిట రాజకీయాలు చేసి ఓట్ల లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని అన్నారు. గిరిజనుల కోసం పరితపిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అంటూ కాంగ్రెస్ పార్టీ ఆదివాసిల పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిందని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసులు గిరిజనులు అమాయకులు వారు తమ అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని, వారిపై కొన్ని దుష్టశక్తులు మను వాదాన్ని రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ హయాం నుండి ఆదివాసుల కోసం దళిత గిరిజనులకు సమాజంలో సమానత్వం కోసం నేటి వరకు పనిచేస్తూనే ఉందనిఅన్నారు. ఆదివాసుల మేలుకోరకు కుల గణన సర్వే తెలంగాణలో చేసిన సర్వే పై దేశ వ్యాప్తంగా చర్చ జరగుతుందని తెలిపారు. కుల గణన సర్వే 90 శాతం పూర్తయిందని, గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని, గిరిజనులు మొదట విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గిరిజనులు అటవీ భూములు, ఇతర వనరులు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లపుడూ పోరాడుతూనే ఉంటుందని, గత పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణాను అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. రానున్న రోజుల్లో మిగతా హామీల అమలు కోసం కృషి చేస్తాం. ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన వారు ఆదివాస గిరిజనులకు సరైన మార్గంలో నడిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు కష్టపడాలి పోరాటం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ జిల్లా, రాష్ట్ర నాయకులు, మహిళలు, గిరిజన యువకులు పాల్గొన్నారు.

# పదేండ్ల రేషన్ కార్డుల కల సాకారమైన వేల నేతలకు పాలాభిషేకం

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ఇచ్చిన పార్టీకే తెలంగాణ ప్రజల కష్టాలు తెలుస్తాయి ఏ లక్ష్యంతోనైతే తెలంగాణ తల్లి సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఆవిష్కృతం చేసిందో ఆ లక్ష్యాన్ని పది సంవత్సరాలు పరిపాలించిన గులాబీ పార్టీ నాయకులకు తమ సొంత జేబులు నింపుకోవడం తప్పితే ప్రజల అవసరాలు వారికి కంటికి కనిపించకుండా పోయాయి. ప్రతి పేదవాడి కళ తెల్ల రేషన్ కార్డు ఉన్నవాడికి విదేశీ వీసా ఎంత ప్రత్యేకమైనదో పేదవాడికి రేషన్ కార్డు అంతకంటే గొప్పది. పేదవాడికి రేషన్ కార్డు ఇద్దామన్న సోయి కూడా లేకుండా రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్న గులాబీ పార్టీ నుండి విముక్తి లభించగానే నేటి ప్రజాపాలనలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఉచిత కరెంటు ఫ్రీ బస్సు ఇలా ఎన్నో పథకాలు ఇందిరమ్మ రాజ్యంలో మనకు కనిపిస్తున్నాయి సోనియమ్మ కలలుగన్న తెలంగాణ రాజ్యం ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మన జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు ప్రతి పేదింటికి రేషన్ కార్డు అందించి ఆయా కార్డులను ప్రతి ఒక్కరికి అందజేయాలని ఆదేశించిన మీదట నేడు నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో స్థానిక 46,48 వ డివిజన్ లలో లబ్ధిదారులకు ప్రభుత్వ చౌక దుకాణం ల వద్ద నూతన రేషన్ కార్డులను అందించడం జరిగింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రతి పేదవాడికి అందే విధంగా రూపకల్పన చేసి అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఏ ఒక్క పేదవాడికి కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వ పథకాలు అందాలని దానికి ప్రభుత్వ యంత్రాంగం పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని దిషా,నిర్దేశం చేశారు.. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఖమ్మం నియోజకవర్గం పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం రెండు జోడెద్దుల్లాగా పరిగెత్తుతూ రాష్ట్రంలోనే ఖమ్మం నియోజకవర్గం రోల్ మోడల్ గా నిలిచేటట్టు తుమ్మల గారు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ , బాణాల లక్ష్మణ్ 46 వ డివిజన్ ,కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య,, 46,48 డివిజన్ ల అధ్యక్షులు షేక్ రజ్జి, బోజెడ్ల సత్య నారాయన 46 వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు తుపాకుల మధు, జెట్ట కృష్ణయ్య, మరాఠీ యాదయ్య,శనిగరం ఉప్పలయ్య, కొక్కిరేని వెంకటేశ్వర్లు,అల్లే సాయికిరణ్, జాకీర్, బండ రవి, మరాఠీ బీరేష్ ఏమ్మ రామకృష్ణ, అరూరి నరేష్ వట్టికొండ ఉమా దేవి, వట్టికోండ వర ప్రసాద్,, చల్లా రమేష్, , గోనెల రవిశంకర్ , , కర్రే వినోద్, , తుల్మా శ్రీను, ఉమా



మహేష్, నజీర్, గుజ్జ సాయికుమార్, జహీర్, సారంగపాణి జిల్లపల్లి సులోచన, రేషన్ డీలర్ సరాబు హేమలత రాజి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ూూ

# ఖమ్మంలో కాషాయం జోష్..!









రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం.

వంద కార్లతో భారీ కాన్వాయ్.

కూసుమంచి శివాలయంలో పూజలు.

ఖమ్మం వీధుల్లో బైక్ ర్యాలీ సందడి.

అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి.

మేధావులతో సమకాలీన అంశాలపై చర్చ.

భారీగా తరలివచ్చిన కార్యకర్తల కదలిక.

పార్టీ కార్యాలయ ప్రారంభంతో కొత్త శకం.

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ పునాది మరింత బలపడేలా ఈ పర్యటన సాగింది. సంప్రదాయ పూజలతో ప్రారంభమై, మేధో మంతనంతో ముగిసిన ఈ పర్యటనలో పార్టీ భావితరాల కార్యకలాపాలకు దిశానిర్దేశం లభించింది.నాయకునిగూడెం వద్దే వందలాది కార్యకర్తలు కార్లపై చేరుకుని భారీ కాన్వాయ్ ద్వారా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, ఇతర నేతలు రాష్ట్ర అధ్యక్షునికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రామచంద్రరావు మొదట కూసుమంచిలోని శివాలయాన్ని దర్శించి గణపతి పూజలతో పర్యటనకు శుభారంభం చేశారు. స్థానికులు సాంప్రదాయబద్ధంగా పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం నగరంలో వేలాది మంది కార్యకర్తల బైక్ ర్యాలీతో దత్త తిరిగారు. వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు. ఇది సమాజంలో న్యాయం, సమానత్వం పట్ల పార్టీ కట్టుబాటును చూపించింది. ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా నేతల కాన్వాయ్ సప్తపది ఫంక్షన్ హాల్‌కి చేరగా, అక్కడ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ. .. బీజేపీ మాత్రమే ప్రజల పక్షాన నిలబడి వ్యవస్థను మారుస్తుంది. ఖమ్మంలో పార్టీ బలపడటం నా ప్రధాన లక్ష్యం," అని చెప్పారు.పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు తమ ప్రాంతీయ సమస్యలు వివరించి, పార్టీ బలోపేతానికి సూచనలు చేశారు. మేధో మంతనంలో మౌలిక అవసరాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి.ఈ అనంతరం ఖమ్మం బైపాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కొత్త బీజేపీ జిల్లా కార్యాలయాన్ని రామచంద్రరావు ప్రారంభించారు. ఈ కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారనుంది. ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.తర్వాత సూర్యతేజ ఫంక్షన్ హాల్‌లో మేధావులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిస్థితులు, సామాజిక సమస్యలు, రాజకీయ వ్యూహాలు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను విన్నారు. ఖమ్మం పర్యటన ముగిసిన అనంతరం రామచంద్రరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయలుదేరారు. ఈ పర్యటన బీజేపీకి స్థానికంగా మళ్లీ ఉత్సాహం నింపింది. పూజలతో ప్రారంభమై, బహిరంగ కార్యక్రమాలు, మేధోచర్చలతో ముగిసిన ఈ పర్యటన కార్యకర్తల్లో నూతన ధైర్యాన్ని కలిగించింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తెలంగాణ ప్రభుత్వం నిబంధనల మేరకే చేయాలి- రాయికల్ మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మేరకే ఇందిరమ్మ ఇంటిలబ్ది దారులు ఇళ్ళ ను నిర్మించుకోవాలని రాయికల్ మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 6, 10,12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారుడు 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి.వెంకటి, హౌసింగ్ ఏ.ఈ.పి తిరుమల, మున్సిపల్ సిబ్బంది గంగారెడ్డి, అశోక్ సుదర్శన్, మిగతా సిబ్బంది మరియు వార్డు కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 'వేయి పడగల ఆదిశేషుడు (నాగసర్పం) విష్ణుమూర్తికి పాన్పు'

## ఘనంగా మండలంలో నాగపంచమి వేడుకలు



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** రాయికల్ మండలంలోని గ్రామాలలో భక్తులు నాగుల పంచమి పర్వదిన సందర్భంగా పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేకంగాపూజలు చేశారు. అనంతరం గ్రామ శివాలయాలలో ఆదిదేవుడైన పరమేశ్వరున్ని, గ్రామాల్లో దేవతల ఆలయాలలో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం శుద్ధ పంచమిరోజె నాగ పంచమి. బ్రహ్మదేవుడు ఆదిశేషువును అనుగ్రహించిన రోజు అని ప్రతితి. నాగ పంచమి నాడు నాగదేవతను పూజించి పుట్టలో పాలు పోసి నాగదేవతను పూజించిన వారికి సంవత్సరం పొడుగున ఏ సమస్యలు రాకుండా అన్నిసవ్యంగా నేరవేరుతాయని శాస్త్రకం చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు రాయి, రప్ప, చెట్టు, చేమ, వాగు నీరు,నిప్పు అన్నింటా అందరిలోనూ దైవత్వాన్ని దర్శించే విశిష్టమైన సంస్కృతి హిందువులది హిందువుల దృష్టిలో "పాము కూడా పరమాత్మ స్వరూపమే" ఆదిశేషుడు విష్ణుమూర్తికి పాన్పు, వాసుకి పేరు గల నాగసర్పం పరమేశ్వరుడికి కంఠాభరణం, వినాయకుడికి నాగ యజ్ఞోపవీతుడు. శ్రావణ మాస శుక్ల పంచమి నాడు నాగారాధన చేయడం అత్యంత శ్రేష్ఠమైనది నాగ పంచమి రోజున సాంప్రదాయానుసారం మహిళా సోదరీమణులు తమసోదరులకు పాలతో నేత్రాలను (కళ్ళు) కడిగి ఆశీర్వదించారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ధనసరి అనసూయను కలిసిన సిపి





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,రూరల్ డెవలప్మెంట్,రూరల్ వాటర్ సప్లై, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాయంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, రూరల్ వాటర్ సప్లై, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు.

# నూతన రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత మెరుగ్గా చేరువ అవుతాయి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డులను నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ తో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది,రేషన్ డీలర్లు, రేషన్ కార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

## జీవన్ ఆధార్ సొసైటీ ఫౌండేషన్ డాక్టర్ నిహారిక-నిరపమ-సక్కుబాయిజి





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పేద విద్యార్థులకు చేయూతను అందించే ఉద్దేశంతోనే కేజీబీవీ పాఠశాలలో బాలికలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామని జీవన్ ఆధార్ సొసైటీ డాక్టర్ నిహారిక, ఫౌండేషన్ ప్రతినిధులు జేపీసీ ఫౌండర్ నిరుపమా, సక్రుబాయ్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని కేజీబీవీ విద్యార్థినిలకు పాపన్నపేటలో 71 మంది కి శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఆగస్టు-సెప్టెంబర్- అక్టోబర్-నవంబర్ నెలకు సరిపడ శానిటరీ ప్యాడ్స్ ను అందించామన్నారు. అనంతరం సెక్రెటరీ సక్రుబాయ్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. మెదక్ జిల్లాలో పాపన్నపేట, కొల్చారం,టేక్మాల్, చిన్నశంకరంపేట, కేజీబీవీలలోని విద్యార్థులకు సరిపడా ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ శ్రీనివాస్.



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : ఇబ్రహీంపట్నం కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో జూలై 31న ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసి, ఎంఈసి గ్రూపులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 31( గురువారం) స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో సీఈసీ, ఎంఈసి గ్రూపుల నందు సీట్లు ఖాళీగా ఉన్నాయని స్పాట్ అడ్మిషన్స్ ద్వారా వాటిని భర్తీ చేస్తామని తెలిపారు. పైన తెలిపిన గ్రూపుల యందు అన్ని కేటగిరీలలో సీట్లు ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో 360 గాని అంతకన్నా ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు రావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అయిన తమ కళాశాలలో ఇంటర్ తో పాటు సీఎంఏ, క్లాట్ ఇతర కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు స్వయంగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల లోపు కాలేజీకి వచ్చి తమ యొక్క అప్లికేషన్ సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. పదవ తరగతి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఆయా కేటగిరీలను బట్టి ఆయా గ్రూపుల నందు ఎంపిక చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నిజమైన సేవకు నిదర్శనంగా నిలుస్తుంది " జి ఎస్ ఎస్ " (గ్రేస్ సర్వీసు సొసైటీ)

ముఖ్యఅతిథిగా విచ్చేసిన 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ.






**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఖమ్మం అర్బన్ లోని దాదాపు 20 పాఠశాల లకు అనగా దాదాపు 1100 మంది విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు వితరణగా ఇవ్వడం జరిగింది. సంభానినగర్, కూచవల్వాల్, రాజేంద్ర నగర్, రాజేంద్రనగర్ కాలనీ, బికె బజార్, బెస్తకాలనీ, రజకవీధి, సుందరయ్య నగర్, కస్బాబజార్, నిజామ్ పేట, ఇందిరానగర్, అల్లిపురం, కొత్తగూడెం హెచ్ సి, కొత్తూరు, అగ్రహారం, జగ్గయ్యమిల్లు, పాక బండ, పార్శిబందం మరియు ఇతర పాఠశాలలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ' జి ఎస్ ఎస్ ' వ్యవస్థాపకులు . బిషప్ జాకబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గత 5 సం? లనుండి సార్ చేసే సేవలు మరువలేమని కొనియాడారు. దీనిలో జీవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ చేతుల మీదగా బ్యాగులు అందజేయడం జరిగినది. ఎం ఈ ఓ .శైలజాలక్ష్మి, కాంప్లెక్ హెచ్ఎం క్రిష్ణకుమారి, గాయత్రి , గ్రేస్ నుండి మురళీక్రిష్ణా రెడ్డి, జాన్, పాల్గొన్నారు.

## బ్యాంక్ స్ట్రీట్ ఉప పోస్ట్ ఆఫీస్ ను హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయొద్దు...

బ్యాంక్ స్ట్రీట్ ఉప పోస్ట్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన పెన్షన్ దారులు...

పెన్షన్ దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విలీనం ఆలోచన విరమించుకోవాలి.

బి ఆర్ ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ...



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కొనసాగుతున్న బ్యాంక్ స్ట్రీట్ ఉప పోస్ట్ ఆఫీస్ ను హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయాలనుకునే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బ్యాంక్ స్ట్రీట్ ఉప తపాల కార్యాలయం ముందు పెన్షన్ దారులతో కలసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ పోస్ట్ ఆఫీస్ కింద 3వేల మంది పెన్షన్ దారులతో పాటు 3వేల మంది ఖాతాదారులు ఉన్నారని దీన్ని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయడంతో వృద్ధులు, వికలాంగులు,పెన్షన్లు తీసుకునేందుకు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇదే పోస్ట్ ఆఫీస్ ని గతంలో చర్చి కాంపౌండ్ ప్రాంతంలో నిర్వహించగా దూర భారం కావడంతో తాము అధికారులకు విన్నవించిన వెంటనే 25వ వార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇటీవల పోస్ట్ ఆఫీస్ విజిట్ కు వచ్చిన పిజిఎం ఇక్కడ పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు లేవని కేవలం పెన్షన్ల కోసమే కొనసాగుతుందని చెబుతూ దీన్ని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయాలని రిపోర్టు ఇవ్వడం సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ దారుల జీవితాలతో చెలగాటాలాడుతూ ఉప పోస్ట్ ఆఫీస్ లను ఎత్తివేయాలని చూడడం దారుణం అన్నారు. పేదలు,వృద్ధులు, వికలాంగులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు స్ట్రీట్ పోస్ట్ ఆఫీస్ ను ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వృద్ధులు, వికలాంగులు,పెన్షన్ దారులతో కలిసి పెద్ద ఎత్తున పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు అర్వపల్లి లింగయ్య, బైరు వెంకన్న ముదిరాజ్, వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కామ్రేడ్ ఓంకా ర్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగులో సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ పార్టీ సభ్యురాలు ఏపూరి పిచ్చమ్మ లకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించడం జరిగింది. అనంతరం వారుమాట్లాడుతూ ఎం సిపిఐయు వ్యవస్థాపక నాయకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా మన జిల్లాలో ఆగస్టు 8వ తారీఖున రైతాంగ సమస్యలు, భూ పోరాటాల పై ఓంకార్ పాత్ర అంశంపై రౌండ్ టేబుల్ నిర్వహించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశాలకు వామపక్ష అఖిలపక్ష పార్టీలను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. కామ్రేడ్ ఓంకార్ ఏపూరు గ్రామంలో జన్మించి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలలో ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి అనర్గళంగా రెండున్నర గంటలు అసెంబ్లీలో మాట్లాడి అసెంబ్లీ టైగర్ గా పేరు పొందారని తెలిపారు. శతజయంతి వార్షికోత్సవాలను సంవత్సరం పాటు నెలకు ఒక కార్యక్రమం చొప్పున పార్టీ జిల్లా కమిటీ తీసుకొని పనిచేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆత్మకూరు ఎస్ మండలం గట్టికల్లు గ్రామంలో బచ్చు కోటయ్య మోరపాక ఉగ్రయ్య ల సహాయ సహకారాలతో విగ్రహ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసినందుకు వారికి జిల్లా కమిటీ తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ గట్టికలు గ్రామంలో విగ్రహ నిర్మాణ చేయుటకు పార్టీ జిల్లా నాయకత్వం పూనుకోవాలని ఆ దిశగా అన్ని గ్రామ శాఖలు పనిచేయాలని తెలిపారు. త్వరగా విగ్రహావిష్కరణకు సహకరించాలని ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్క శ్రీనివాస్, నలుగురి రమేష్, వేముల పెద్ద నరసయ్య, శ్రీరామోజు ఉమేష్ ,సోమగాని వెంకన్న నూక పంగు వైభవ్, గుంటక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల ఎంఈఓ హబీబ్ ను వెంటనే సస్పెన్షన్ చేయాలి

లిజిల్లా కలెక్టర్, డీఈఓ లకు ఫిర్యాదు:

లిటీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కుల్కచర్ల మండల ఎంఈఓ హబీబ్ అహ్మద్ కొన్ని సంఘాలకు ఏజెంట్ గా మారి వ్యవహరిస్తున్నారని అటు పాఠశాల ఇటు మండల విద్యాధికారి విధులకు ఎగనామం పెడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తూ, విద్యాధికారి మండలంలోని అందరూ ఉపాధ్యాయులకు సమన్యాయం చేయవలసిన అధికారి కొన్ని సంఘాలను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని, మండలంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తున్న సంఘాల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తూ ,కావాలని సమస్యలకు సృష్టించి కాలయాపన చేస్తున్నారని, గత సంవత్సరం జూన్, జూలై నెలలో జరిగిన బదిలీలలో కొన్ని ఉపాధ్యాయుల ఖాళీలు లేనప్పటికి ఉన్నట్లుగా చూయించి ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురి చేశారని అనేక తప్పులు చేశారని, ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించిన ఫైళ్లను జిల్లా విద్యాశాఖ అధికారికి పంపడం లో నెలల తరబడి మండల విద్యాధికారి కార్యాలయంలో ఫైలు మూలుగుతున్నాయని మండల విద్యాధికారికి సంఘ సభ్యత్వం మీద ఉన్న శ్రద్ధ ఫైల్ క్లియర్ చేయడంలో లేదని, విద్యాధికారి ఏ సంఘాలతో సంబంధం లేకుండా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సమన్యాయం పాటించవలసిన అధికారి ప్రధాన సంఘానికి ఏజెంట్గా వివరిస్తూ సాక్షాత్తు సభ్యత్వ క్యాంపెన్లో ప్రత్యక్షంగా జూలై 28, 2025న పాల్గొనడం జరిగిందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధిని కాపడవలసిన మండల విద్యాధికారే ఉపాధ్యాయులచే ఆ సంఘానికి సభ్యత్వం చేయించడం ఏమిటని ఇది ఉపాధ్యాయుల పైన తీవ్ర ప్రభావాన్ని చూపారని నిబంధన ప్రకారం మండల విద్యాధికారి ఎలాంటి సంఘాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించవలసి ఉండగా ఒక సంఘానికి తొత్తుగా మారి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమని నిబంధనలు అతిక్రమించి పాలన వ్యవహారాల్లో తాత్సారం చేస్తున్న ఎంఈఓ ను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటరత్నం ఏ రాములు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి రీజనల్ డైరెక్టర్ హైదరాబాద్ కి మంగళవారం ఫిర్యాదు చేయడం జరిగిందనీ తెలిపారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** అర్హతలున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చించి రేషన్ దుకాణాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. డబ్బుల కోసం రేషన్ బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించ వద్దని విజ్ఞప్తి చేశారు. అలా విక్రయిస్తే శాశ్వత ప్రాతిపదికన రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరించారు. చిన్నచిన్న కారణాలతో రేషన్ కార్డుల దరఖాస్తులను తిరస్కరించవద్దని అధికారులకు ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు. మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వరూప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థ ఏర్పాటుకు కృషి



















రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన

పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్ మండలం దౌలాపూర్ లో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు,

రూ.20 కోట్లతో నియోజకవర్గానికి మంజూరైన ఆరు 33/11 కే వి సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన,

తాండూరు పట్టణంలో దాదాపు రూ.10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకుస్థాపనలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు భయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందనెల్లి జిపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ .... ప్రజా సమస్యలు, బాధలను అర్థం చేసుకొని ప్రజా పాలనను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో చేపట్టని పనులన్నింటిని పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంకా భవిష్యత్తులో అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని అర్హులైన పేదవారికి కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకు గాను 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మంజూరు చేస్తూ, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడికి 5 లక్షల చొప్పున దంగదును జమ చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వైద్య సదుపాయి నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా 25 ఎకరాల్లో రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోదపడుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిన్నెం తీసుకుందని ఆయన అన్నారు. జనాభాలో సగభాగమైన మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందని, ఒక సంవత్సరంలోనే 21 వేల కోట్ల రుణాలను అందించిన ఘనత ప్రజాపాల ప్రభుత్వందని ఆయన తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా మహిళలకు ఆర్టీసీల్లో బస్సులను అద్దెకివ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల పక్షపాతిగా రైతుల బాధలను తెలుసుకున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలతో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు.వసతి గృహాల్లో మెస్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు వసతి గృహాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. లో వోల్టేజ్ ని అధిగమించేందుకు గాను రాష్ట్రంలో అవసరానున్న ప్రాంతంలో విద్యుత్తు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జనాభా ప్రాతిపదికన బహుజనుల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వ తీర్మానాన్ని కేంద్రానికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఆమోదం తెలుపుతుందని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.గత ముఖ్యమంత్రి పదేళ్ళలో ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని, ఇప్పుడు దానికి నెలకు ఆరు వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.అప్పులకు వాయిదాలు, వడ్డీలు కడ్తూనే మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్ లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చడంమహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు కరంటు వాడుకునే పేదల కుటుంబాలకు ఉచిత కరంటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంపు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు మంజూరు ఇలా పేదలకు మేలు జరిగే పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే జిల్లాలో పంచాయితీ రాజ్ , ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు కాగా పనులు వేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగాకోట్ పల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ. 90 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయనీ అని తెలిపారు. పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి దుగ్గిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ... సంక్షేమ కార్యక్రమాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతగానో దోదపడుతుందన్నారు. రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న రకం బియ్యం పొద్దు తారని, దీనివల్ల ఎంతమంది పేదలు లబ్ధి పొందుతారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అరుడైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 75 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. రూ .9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు రుణమాఫీని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్ వరకు 63 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలకు నాంది పలకడం జరిగిందని మంత్రి సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం కొత్త రేషన్ కార్డులు పంపిణీ ఆయన తెలిపారు.మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గం లో కొత్తగా 7,043 కార్డులు మంజూరు కాగా దీనితో 22,292 మంది కి లబ్ధి చేకూరుతుంది.ఇలా బషీరాబాద్ లో 706, పెద్దెముల్ లో 1939, తాండూరు మండలం మరియు మున్సిపల్ లో 3315,యాలాలలో 1083 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత,అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
జరుగుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గం లో కొత్తగా 7,043 కార్డులు మంజూరు కాగా దీనితో 22,292 మంది కి లబ్ధి చేకూరుతుంది.ఇలా బషీరాబాద్ లో 706, పెద్దెముల్ లో 1939, తాండూరు మండలం మరియు మున్సిపల్ లో 3315,యాలాలలో 1083 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జీవో 282 ను తక్షణమే రద్దు చేయాలి

**నాలుగు లేబర్ కోడ్ లను విరమికోవాలని అసెంబ్లీ లో తీర్మానం చేయాలి.**

**ఆటో మోటార్,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి.**

**జూలై 31న ఛలో కలెక్టరేట్.**

**గొడ్డలి నర్సయ్య టియుసిఐ జిల్లా అధ్యక్షులు**

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కార్మికుల హక్కుల సాధనకై జులై 31న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్మికుల అడ్డాల దగ్గర కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలతో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుసీఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రం, దేశంలో కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశంలో అనేక రకమైన సమస్యలను,ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అన్నారు. సకాలంలో జీతాలు ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం వలన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన్నారు. ఈ ఎస్ ఐ,పీఫ్ లు అడిగితే యాజమాన్యం పనిలో నుండి తొలగించడానికి పూనుకుంటుంది అన్నారు. అవుట్సోర్సింగ్,కాంట్రాక్టు వ్యవస్థను తీసుకొచ్చి పన్నెండు గంటలకు పని చేయిస్తు పని భారం పెంచుతున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు వచ్చే బకాయిలు ఇంతవరకు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణరంగ కార్మికులకు సంక్షేమ పథకాలను పెంచి,ప్రైవేట్ ఇన్సూరెన్స్ కార్మికులకు అప్పగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో రంగ,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అన్నారు.కార్మికులందరికీ నెలకు 26వేల జీతం ఇవ్వాలని, ఆటో కార్మికులకు, పేద భూమిలేని వ్యవసాయ కూలీలకు 12000వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతి ఒక్క కార్మికునికి చట్టభద్దమైన హక్కులు కల్పించాలని కోరారు.స్వాతంత్ర్యం రాకముందే 1926లోనే కార్మిక చట్టాలు రూపొందాయని అలా పోరాడి సాధించుకున్న



చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ దానికి వత్తాసు పలుకుతున్న ప్రభుత్వాల కుట్రలను కార్మికులంతా సంగటితమై తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, డివిజన్ నాయకులు ఉత్తరాది మోహన్,రాములు,నగేష్,సైదులు,కృష్ణ, అంజయ్య, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు పూర్తి చేయాలి



**జాగా లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి**

**మంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ ప్రకటించిన అర్బన్ ఎమ్మెల్యే**

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** అర్బన్ నియోజకవర్గంలో నిరుపేదలు సొంత ఇల్లు లేక కుటుంబాలతో ఇబ్బందులు పడుతున్నారని, గత 11 ఏళ్ల నుండి ఒక్క ఇళ్ళు కూడా గరిబోనికి లబ్దిచేకురాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు పూర్తి చేయాలనీ, సొంత జాగా లేని వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



మంత్రి ద్రుష్టికి తీసుకువచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో మొదటిసారి జిల్లా అధికార యంత్రాంగంతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్కను ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువాతో సత్కారించి పూల బుకేతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో గత 11 ఏళ్ల నుండి ఒక్క ఇళ్ళు కూడా గరిబోనికి లబ్దిచేకురాలేదని అన్నారు. మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు పూర్తి చేయాలనీ, జాగా లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయన్నారు గత సంవత్సరం హౌసింగ్ మినిస్టర్ ఇదే కలెక్టరేట్లో సమీక్షా నిర్వహించి దసరాకే ఇండ్లు మంజూరు చేస్తామని ఇప్పటికి అతి, గతి లేదన్నారు. మూడు నెలలో ప్రభుత్వం చొరవ తీసుకొని 3500 ఇందిరమ్మ ఇండ్ల భర్తీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరమ్మత్తులు చేసిలబ్ధిదారులకు పంపిణి చేయకపోతే ప్రజల తరుపున ఉద్యమం చేపడతాం అన్నారు అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షకు పునుకుంటాం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం అవుతుందన్నారు రోజుకి 2 వేల మంది వస్తున్నా ఆసుపత్రిలో లిఫ్టులు పనిచేయడం లేదని, స్కానింగ్ యంత్రాలు సరిగా పనిచేయడం లేదని, వైద్యుల కొరత, వివిధ సమస్యల వలయంగా మారిన సివిల్ ఆసుపత్రి పై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలన్నారు. మదర్, చైల్డ్ విభాగం ప్రారంభనికి నోచుకున్న వైద్యనికి నోచుకోవడం లేదన్నారు, వెంటనే సేవలందించే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో ఉన్న బస్తి దావఖనలో సకల సౌకర్యాలు ఉన్నప్పటికీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని అన్నారు జిల్లా వైద్య అధికారి ప్రత్యేక ద్రుష్టి పెట్టలని సూచించారు. అర్బన్ నియోజకవర్గనికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అర్బన్ నియోజకవర్గనికి ప్రత్యేక నిధులు 100 కోట్లు మంజూరు చేయాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అర్బన్ నియోజకవర్గం పలు సమస్యల పైన ఇంచార్జ్ మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంరతితోపాటు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి చల్లా నాగులు అపూర్వ స్వాగతం



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం నుండి భద్రాచలం రాములోరిని దర్శించుకునేందుకు వెళ్తున్న ఆయన తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు స్వాగతం పలికి శాలువాలు పూలమాలలతో సన్మానించారు . ఈ సందర్భంగా రింగ్ రోడ్డు సెంటర్లో ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న మాజీ ప్రధాని వాజ్పేయి విగ్రహ నిర్మాణం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలలింగేశ్వరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్, పెరిక కిరణ్, నాయకులు పులి వెంకటేశ్వరరావు, మల్లేడి వెంకటేశ్వరరావు, యద్దనపూడి శ్రీనివాసరావు, గొల్లమందల నరేష్, చౌడా నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఫలహార బండి ఊరేగింపు

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధిలోని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.శ్రావణమాసం సందర్భంగా సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగాహాజరైప్రారంభించారు.ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్ఇంటి వద్ద నుంచి పోతరాజులవిన్యాసాలు,యువకుల నృత్యాలతో



ఉత్సాహంగా ఊరేగింపు సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు రామారావు,మాజీ కౌన్సిలర్,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగళ పూరివెంకటేష్,అధ్యక్షులు పోతురాజు రాములు,ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్, కోశాధికారి గొల్లూరి రాజు,కుత్తాడి గోపీనాథ్,మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు సురకంటి శ్రీకాంత్ రెడ్డి,పోలుసాయిగౌడ్,దమ్మాయిగూడ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కందాడి శ్రావణ్ రెడ్డి,ఉపాధ్యక్షులు మణి గౌడ్,ప్రజా ప్రతినిధులు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో కామ్రేడ్స్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి ల సంస్మ రణ సభ



**కామ్రేడ్ కె.ఎర్రబాబు యు సి సి ఆర్ ఐ (ఎం ఎల్ )పార్టీ నాయకులు.**





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఖమ్మం పట్టణంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు- లెనినిస్టు) యు సి సి ఆర్ ఐ ( ఎం ఎల్ )పార్టీ ఆధ్వర్యంలో భారత విప్లవ పంథా నిర్మాతలు అమరులు కామ్రేడ్ దేవులపల్లివెంకటేశ్వరరావు,తరిమెల నాగిరెడ్డి మరియు శిష్టా విజయ్ శర్మ ల"సంస్మరణ సభ"ను యు సి సి ఆర్ ఐ (ఎంల్) పార్టీ నాయకులు కామ్రేడ్ కె.ఎర్రబాబు అధ్యక్షతన జరిగింది.ఈ "సంస్మరణ సభ"కు ముఖ్యఅతిథిగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డాక్టర్ జతిన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ దేవులపల్లి వెంకటేశ్వరరావు బండమీది చందుపట్ల గ్రామంలో జన్మించి విద్యార్థి దశనుండే అభ్యుదయభావాలు ఆకట్టి కమ్యూనిస్టు పార్టీ ఆకర్షితులై సభ్యత్వం తీసుకున్నారు. బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి వందేమాతరం ఉద్యమంలో పాల్గొని విప్లవానికి నాంది పలికి,నాటి తెలంగాణ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు,దేశముఖ్ గుండాల వెట్టి చాకిరి గురవుతున్న సామాన్య ప్రజలను సంఘటిత పరచి "తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం"స్వయంగా నిర్వహించి పది లక్షల ఎకరాల భూములను పంచుకొని,మూడువేల గ్రామాలలో ఎర్రజెండానుఎగురవేశారు.ఈనాడు భారతదేశంలో ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి.. సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారానే ఉద్యమాలు ముందుకు కొనసాగుతాయని అని భారత విప్లవోద్యమ నిర్మాతలు కామ్రేడ్స్ డి.వి,టి.ఎన్ లు చూపిన జనతా ప్రజాతంత్ర విప్లవ బాటలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తున్నాము.ఈ ప్రజా యుద్ధ పంథాలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలి అని అన్నారు.ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్డి.విజయేందరావు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని బారత పాలకవర్గాలు 78 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చి పూర్తికావస్తున్న భూమి సమస్యలపై పోరాడుతున్న ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏజెన్సీ ప్రాంతంలోనీ గిరిజనులపై నిర్బంధం కొనసాగిస్తుంది.అయిన తాము పోడుకొట్టిన భూములను సైతం సాధించే వరకు మా



పోరాట%శీ% ఆగదు అని పోడు భూములపై గిరిజన, గిరిజనేతర పేదలు అందరిని ఐక్యతతో విప్లవోద్యమంగా ప్రజలను ముందుకు కదిలిస్తూ పోరాటాలు త్యాగ ఫలితమే భారత విప్లవ రథసారదులు కామ్రేడ్ డి వి,టి.యన్ లకు అందించే అసలైన నివాళి.కామ్రేడ్ విజయ్ శర్మ డి వి,టి యన్ రూపొందించిన లైన్ ను ఏకీభవించి పార్టీలోకి వచ్చి50 సంవత్సరాలు అయి 40 సంవత్సరాలు అజ్ఞాతంలో ఉండి,10 సంవత్సరాలు ప్రజల మధ్య జీవనం సాగించిన గొప్ప విప్లవ త్యాగమూర్తి కామ్రేడ్ విజయ్ కీ మనమ దిస్తున్న అసలైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ ఎర్రయ్య,గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నెబోయినవెంకటాద్రి,ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య, భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్ట్ లెనినిస్టు)ఉక్రి్క (ఎంల్)రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పోలెబోయిన ముత్తయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఒపీడీర్)జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణా చారి, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తి రామచంద్రయ్య మరియు నవోదయ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. ఈ"సంస్మరణ సభ"లో కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# అవకతవకలకు పాల్పడినఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగింపు.!

**డిఆర్డివో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేసిన ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ.!!**




**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో 2024 25 సంవత్సరానికి సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ పనులలో ఫీల్డ్ అసిస్టెంట్ దొంతి లక్ష్మణ్ గౌడ్ అగ్రికల్చర్ పనులలో భాగంగా నాటిన మొక్కలు, పనులు చేసిన వారిపై కాకుండా చేయని వారిపై బిల్లులు వేసి ఫీల్డ్ అసిస్టెంట్ దొంతి లక్ష్మణ్ గౌడ్ భారీగా అవకతవకలు చేశాడని, ఏప్రిల్ లో జరిగిన ప్రజా వేదికలో గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, జిల్లా అధికారులు గ్రామంలో పూర్తి విచారణ చేసి డిఆర్డిఓ శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగించినట్లు శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

# డప్పు మాస్టర్, ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారులు లాల్ సింగ్ కు సంతాపయి



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** డప్పు మాస్టర్ ప్రజా నాట్య మండలి సీనియర్ కళాకారులు లాల్ సింగ్ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. బోసు సెంటర్ లాల్ సింగ్ ఇంటి వద్ద ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు నివాళులు అర్పించారు. అమరులను స్మరిస్తూ గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి సీనియర్ నాయకులు ప్రజాకవి దేవేంద్ర మాట్లాడుతూ లాల్ సింగ్ చాలా నిబద్ధత గల వ్యక్తి, జిల్లాలో అనేక డప్పు బృందాలకు డప్పు నేర్పించిన మంచి మాస్టర్ అని ఆయన మరణం కళా రంగానికి తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే లాల్ సింగ్ కు నిజమైన నివాళి అని అన్నారు. లాల్ సింగ్ కు నివాళి అర్పించిన వారిలో ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కార్యదర్శి వేముల సదానంద్, జిల్లా నాయకులు నందిగామ కృష్ణ, షేక్ హిమామ్, ఆంథోనీ, మల్లయ్య, లింగయ్య,మరియు లాల్ సింగ్ వద్ద డప్పు నేర్చుకున్న పెద్ద మండవ డప్పు బృందం డప్పు వాయిద్యాలతో ఘనంగా నివాళులర్పించారు.

# తెలంగాణ రాష్ట్రంలో విద్య శాఖ మంత్రి నియమించండి

**తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం - బీ ఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మంత్రులను వినతిపత్రం**






**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమంలో ఉప మంత్రి బట్టి విక్రమార్క పర్యటనలో మంగళవారంవికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి బిఆర్ఎస్వి దత్తాత్రేయ రావు కలిసి తెలంగాణ రాష్ట్రంలో విద్య శాఖ మంత్రిగా నియమించాలని కోరడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగాఈ కాంగ్రెస్ మంత్రులు తిరగాలన్న విద్యాశాఖలో మంత్రిని ఏర్పాటు చేసుకొని వివిధ జిల్లాల కార్యక్రమాలలో పాల్గొనాలని బి ఆర్ ఎస్వీ డిమాండ్ చేస్తుంది, అలాగే తెలంగాణలో విద్యా భరోసా కార్డు కార్డు ఏమైంది, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా హామీ ఇచ్చారు, ఇంకా ఇవ్వలేదు,మా తెలంగాణలో అవ్వ తాత లకు ?4,000 పెన్షన్ ఇస్తా అన్నావ్ ఆ హామీ ఏమైంది, అలాగే మా అక్కాచెల్లెళ్లకు ప్రతి ఆడబిడ్డ కి స్కూటీలు ఇస్తానన్నాడు, అవి ఏమైంది, ఇంకా తెలంగాణ బనకచర్ల పైన నీటి వాటా పై వెంటనే తెల్సానని బీ ఆర్ ఎస్వీ డిమాండ్ చేస్తుంది, అదే విధంగా మహిళలకు ప్రతి ఇంట్లో ఉన్న మహిళలకు 2500 ఇస్తానన్నావ్, ఆ ముచ్చట కూడా ఏమైంది, తెలంగాణలో ఉన్న రైతులకు మహిళలకు విద్యార్థులకు అందరికి మోసం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని వెంటాడి ఎక్కడికి అక్కడ నిలదీస్తూ ఉండాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్వీ నాయకులు వినోద్ కుమార్, చంద్రకాంత్ రెడ్డి, విక్రాంత్, షోహెబ్, కామిల్ , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల వరకు టుబాకో కంట్రోల్

**"మాచన" లేఖ కు కేంద్రం స్పందన, కోట్పా చట్టం అమలు కు ఆదేశాలు.**





18th July 2025

Dear Colleague,

The Ministry of Health and Family Welfare, Government of India remains committed to protecting and promoting the health of all citizens through evidence-based policies, strong public health legislation and national programmes. As you are aware, tobacco use is a leading cause of preventable death and disease in the country and continues to pose a significant public health challenge. As per the Global Adult Tobacco Survey (GATS-2), 2016-17, approximately 26.7 crore individuals aged 15 years and above in India use tobacco in some form. While there has been a decline from GATS-1, the burden remains substantial, particularly among youth and vulnerable populations. Against this background, this Ministry has persistently taken significant steps to address the burden of tobacco use. The Ministry has enacted the Cigarettes and Other Tobacco Products Act (COTPA), 2003 and rules thereunder, the Prohibition of Electronic Cigarettes Act (PECA), 2019 and has operationalised the National Tobacco Control Programme (NTCP) to support States and Union Territories in implementing comprehensive tobacco control measures nationwide.

2. However, this Ministry has been receiving several complaints regarding violations of various provisions of tobacco control laws and policies, including, but not limited to, the sale of tobacco products to minors and within 100 yards of educational institutions, smoking in public places, tobacco advertisements and promotion, including advertisements on digital platforms, and reported availability/sale of e-cigarettes and similar devices.

3. The effective implementation and enforcement of tobacco control laws and initiatives is possible only through the dedicated efforts of all States/UTs.

4. In this regard, your immediate intervention is requested to issue necessary directions to all concerned, including the State Tobacco Control Cell, District Administration, Law Enforcement Agencies, Municipal Authorities, Gram Panchayats etc., to take proactive and coordinated action for the effective enforcement of the aforementioned laws and initiatives. I look forward to your leadership and efforts towards comprehensive tobacco control in your State/UT.

With regards,

Yours sincerely,

The Secretary (Health) of all States/UTs

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** "హాలో యే రఘునందన్ మాచన హై.?!" అంటూ మరొక్క మారు రాష్ట్రపతి భవన్ అధికార వర్గాలు తనకు ఫోన్ చేసి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను పొగాకు నియంత్రణ సెల్ ను రాష్ట్రపతి భవన్ ఆదేశించిన వైనం గురించి తనకు వివరించినట్టు రఘునందన్ చెప్పారు. మంగళవారం ఆయన హైదరాబాద్ లో మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పొగాకు నియంత్రణకు ఆదేశిస్తూ కోట్పా చట్టంను చిత్తశుద్ధితో అమలు, చేయాలని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాసిన లేఖను తనకు ఇ మెయిల్ ద్వారా అందించారని రఘునందన్ చెప్పారు. గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే (జిఏటిఎస్) ప్రకారం దేశ వ్యాప్తంగా దాదాపు 26.7 కోట్ల మంది యువత వివిధ రూపాల్లో పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల తీవ్రంగా ప్రభావితం అవుతున్నారని ఈ లేఖలో వివరిస్తూ రాష్ట్రాలు కోట్పా చట్టంను చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని హెల్త్ సెక్రెటరీ లకు ఘాటు లేఖ రాశారు. గ్రామ పంచాయతీ స్థాయి వరకు పొగాకు నియంత్రణ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నారు.

# ప్రతి ఇంటి ముందూ శుభ్రతే లక్ష్యం

**కమిషనర్ హన్మంతరెడ్డి,**





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** 1వ వార్డులో అవగాహన సమావేశం ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక 1వ వార్డులో 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం పట్టణాలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు ముందుకొస్తే, ప్రజలు కూడా సమానంగా స్పందించి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీల్లో తడి,పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. మురుగు కాలువల నియమిత నిర్వహణ, దోమల నివారణ చర్యలపై ఆయన ప్రత్యేకంగా వివరించారు.ప్రజలతో మున్సిపల్ సిబ్బంది నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని ఆయన స్పందించారు."పట్టణ శుభ్రత సామూహిక బాధ్యత అన్నారు. ప్రజలు మాకు తోడుగా ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందని కమిషనర్ హన్మంతరెడ్డి స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ , మున్సిపల్ అధికారులు డి.ఇ.సత్యారావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఏ.ఇ .తిరుమలయ్య ,ఆర్ ఐ లు గౌసుద్దీన్ ,అజీముద్దీన్ ,వార్డు అధికారి నరేష్ ,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, కాలనీ మహిళలు, స్థానిక యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా శివ నాగ పంచమి...

# మహా అన్నదాన కార్యక్రమం...





**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని అన్ని గ్రామాలలో నాగ పంచమి పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. పంచమి పండుగకు పెళ్లయి అత్తవారింటికి వెళ్లిన ఆడపడుచులు తిరిగి తల్లిదండ్రుల ఇంటికి రావడం ఆనవాయితీగా వస్తుంది. అలా వచ్చిన వారికి తల్లిదండ్రులు పుట్టింటి సరే పెట్టడం సాంప్రదాయంగా వస్తుంది. అనంతరం వారు పుట్ట దగ్గరకు వెళ్లి పూజలు చేసి పుట్టలో పాలు పోస్తారు. వారు వారి సహోదరులకు పాలతో ఒకసారి, నీళ్లతో ఒకసారి కళ్ళు కడగడం జరుగుతుంది. అన్నదమ్ములు ఇంటి ఆడపడుచుల ఆశీర్వాదం తీసుకొని మిఠాయిలు పంచుకొని తినిపించుకుంటారు. బిచ్కుంద మండల కేంద్రంలోని శివనాగ మందిరం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మల లక్ష్మణ్, నూకల రాజు, రవి, కిషన్, సాగర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో శ్రావణమాసం పురస్కరించుకొని సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు . ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగుల పంచమి సందర్భంగా గంగాధర క్షేత్రంలో మహిళలు ఉదయాన్నే వచ్చి నాగదేవతలకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు నాగరాజు శర్మ, నాగలింగం పంతులు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ చలో సిరిసిల్ల



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం మండల మాదిగ నాయకుల ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించరు.ఈసందర్భంగా మనకొండూర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి మాట్లాడుతూ బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కె కాన్వారషన్ పంక్షన్ హాల్లో సమస్త రాజన్న సిరిసిల్ల జిల్లా మాదిగల ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,మందుల సామెలు,వేముల వీరేశం,లక్ష్మి కాంతారావ్,కాలే యాదయ్య,మాణిక్ రావు,విజయుడు, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఖాసిం వీరందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది,కాబట్టి మండలములో అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు,మాదిగ సోదరులు అందరూ ఇట్టి కార్యక్రమానికి హాజరు అయ్యి విజయవంతం చెయ్యగలరని మానకొండూరు నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. ఈకార్యక్రమంలో బిగుళ్ళ విజయ్,మచ్చ కుమార్,బడుగు లింగం, ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షుడు మంద రాజు,బిగుళ్ళ తిరుపతి,కృష్ణా,మల్లేశం,సీను, శ్రీకాంత్,కాసుపాక రమేష్, కిషన్,కనుకయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులు పంచమి వేడుకలు



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : శ్రావణ మాసంలో మొదటి పంచమి మంగళవారం నాగుల పంచమి జరుపుకోవడం జరిగిందని మహిళలు ఇలంతాకుంట మండలంలోని పలు గ్రామాలతో పాటు రేపాక, అరెపల్లె, గ్రామాల్లో మంగళవారం ఉదయం నాగుల పంచమి, చాలా ఘనంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు మాట్లాడుతూ నాగదేవతను పూజిస్తే కష్టాలు తొలగి, సర్పదోషాలు తొలగుతాయని, పుట్టల వద్ద పూలు పెట్టి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అలాగే గత 18సంవత్సరాల క్రితం మండలములోని ఆరెపల్లి గ్రామంలో సుమలత అనే యువతి కి నాగ దేవత పూనిందంటా ఆక్కడ భారీగా కొన్ని నెలలు ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా ల నుంచి ఆరెపల్లి గ్రామానికి వచ్చి వారి బాధలు తెలిపి ఇక్కడ పూజలు చేసి ఈ గ్రామంలో ప్రత్యేకంగా నాగ దేవత ఆలయాన్నే నిర్మించారు,అనంతరం కొన్ని రోజుల తర్వాత సుమలత అనే నాగ దేవత అప్పటి నుంచి ప్రతి నాగుల పంచమి రోజు ఇక్కడ కు వచ్చి ఆలయంలో ఉండడం తో భక్తులు ప్రత్యేక పూజలను చేయడం జరుగుతుంది,ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎక్లారా రోడ్డును బాగు చేయండి సారూ....

గుంతల రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లార చౌరస్తా జాతీయ రహదారి నుండి ఎక్లార, ధన్నూర, సోమూరు చౌరస్తా వరకు ఉన్న రోడ్డును బాగు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారిందన్నారు. వర్షాకాలం కావడంతో గుంతలు వర్షపు నీటితో నిండి ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రోడ్డును బాగు చేయాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకునేవారే లేకుండా పోయారని తెలిపారు. నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి గతంలో నిధులు మంజూరైన పనులు మాత్రం చేపట్టలేదని పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన బీటీ రోడ్డు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఘనంగా నాగుల పంచమి పూజలు

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గుట్టపై ఉన్న నాగదేవత పుట్టకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.





**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : నాగుల పంచమి సందర్భంగా అంగరంగ వైభవంగా నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గుట్టపై ఉన్న నాగదేవత పుట్టకు నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం నాగుల పంచమి సందర్భంగా నాగదేవత పుట్టకు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగేంద్రుని పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు మొక్కుకున్నారు. ఇంటిల్లిపాదిని చల్లగా చూడు నాగేంద్ర అంటూ కట్టుకానుకలు సమర్పించి ఒకరికి ఒకరు స్వీట్ లు తినిపించుకున్నారు.

# కాటేపల్లి గ్రామంలో భూభారతి సర్వే



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు భూభారతి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అంజయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో పదిమంది రైతులు తమ భూమి తక్కువగా ఉందని సర్వే చేయాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దీంతో సర్వే నిర్వహించామని, సర్వే నివేదికను తహసిల్దార్ కు సమర్పిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ వెంకట్, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, మాజీ సర్పంచ్ విట్టల్, రైతులు రామచందర్, రాజు దేశాయ్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ చక్కని వేదిక

ఉచితకంటి వైద్యశిబిరం



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : మండల ప్రజలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదికని మాజీ రాయికల్ మున్సిపల్ చైర్మన్ లయన్స్ క్లబ్ ప్రతినిధి మోరహన్మాండ్లు అన్నారు. మంగళవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని మూటపల్లి గ్రామంలో రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య, ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 84 మందికి కంటి పరీక్షలు చేయగా, 12 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించిన వైద్యులు రేకుర్తి కంటి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. లయన్స్ క్లబ్ సుమారు 2893 మందికి కంటి ఆపరేషన్ లతో పాటు మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టామని, క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రమేష్, భూమయ్య, అంజిరెడ్డి, తిరుపతి, శేఖర్, గంగాధర్, నరసయ్య,సూర్యం రెడ్డి, శ్రీనివాస్ వైద్య సిబ్బంది గ్రామస్తులు ఏలేటి రాజేందర్, ఆరే శ్రీనివాస్, మండరమేష్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

నాగదేవుని పుట్ట వద్ద దీపాలు వెలిగించిన మహిళలు



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నాగేంద్రస్వామికిపంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు పుట్టలో పాలు పోసి నాగదేవుని ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు.

### తాండూర్‌లో మంత్రుల సందడి

## బుయ్యని నివాసంలో ఆత్మీయ కలయిక







**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : తాండూర్‌లో జరిగిన అధికారిక కార్యక్రమం అనంతరం, రాష్ట్ర కేబినెట్‌కు చెందిన ప్రముఖ నేతలు గౌరవ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భన ఒక ఆత్మీయ మధుర క్షణంగా నిలిచింది.ఈ ఆత్మీయ కలయికకు హాజరైన

**ప్రముఖులు:**

డిప్యూటీ సీఎం, భట్టి విక్రమార్క ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, చీఫ్ విప్ మరియు ఎమ్మెల్సీ, పట్నం మహేందర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆర్బిఎల్ సీఈఓ సరళ రెడ్డి బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు మంత్రులను సన్మానించి, ఆత్మీయంగా ఆహ్వానించారు. మంత్రులు కూడా కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు.

# కాగజ్ నగర్లో కావడి యాత్ర





**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : కాగజ్ నగర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం నుండి ఈస్గాం శివమల్లన్న ఆలయం వరకు మంగళవారం కావడి యాత్ర నిర్వహించారు. శ్రావణ మాసంలో ఈ కావడి యాత్ర నిర్వహిస్తారు. ఈ యాత్రలో అమర్నాథ్ నుండి, ఇతర పుణ్యక్షేత్రలు నుండి తెచ్చిన గంగా తీర్థాలను భక్తుల కళశాలలో పోసి ఈస్గాం శివమల్లన్న ఆలయంలో స్వామి వారికి అభిషేకం చేస్తారు. భక్తులు విశేషంగా తరలివచ్చారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తారు.

### అంకుశాపూర్ ప్రాంతంలోని

## పాఠశాలలు సందర్శించిన ఎంఈఓ





**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** :కాగజ్ నగర్ మండలంలోని అంకుశాపూర్, అంకుశాపూర్ కాలనీ, మరేపల్లి పాఠశాలలను మంగళవారం ఎంఈఓ వసాల ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటరాజయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసం, ఉపాధ్యాయుల బోధన, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మరేపల్లి పాఠశాలలో భవన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## ఆస్పత్రిలోని సమస్యలను పరిష్కరించండి



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : కాగజ్ నగర్ ఆసుపత్రిలోని పలు సమస్యలను పరిష్కరించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ ని సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్ బాబు కోరారు. ఆసుపత్రిని వంద పడకల ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో సాధారణ డెలివరీలతో పాటు సిజేరియన్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనరేటర్ పనిచేయక ఇబ్బందులు అవుతున్నాయని, ఆసుపత్రిలోని రోగులకు వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు.

### ఫార్మాసిటీ భూమీ అవకతవకలపై

# మంత్రి శ్రీధర్ బాబుతో కేఎల్ఆర్





**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : గత ప్రభుత్వం చేసిన తప్పిదాలకు పరిష్కారం చూపిస్తాం, కెఎల్ఆర్, రెండు, మూడ్రోజుల్లో ఫార్మాసిటీ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం సేకరించిన భూములు, అవకతవకలు, కోర్టు కేసులు, ఇతరత్రా తప్పిదాలకు పరిష్కార మార్గం చూపేందుకు హైలెవల్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు భూములు సేకరించి రైతులకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ నెరవేర్చకపోవటం వల్ల కోర్టు కేసులు, ప్లాట్ల వివాదాలు, ఇతర ఇబ్బందులు ఉన్నట్లు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... త్వరలో జరగనున్న హైలెవల్ మీటింగ్ లో కలెక్టర్, టీజీఐఐసీ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.గత ప్రభుత్వం సేకరించిన ఫార్మా భూ సమస్యలన్నింటినీ పరిష్కారించేందుకు హైలెవల్ మీటింగ్ ఉపయోగపడుతుందని తెలిపారు.

### గాంధీ నగర్ లో ఘనంగా నాగదేవత

## పుట్టకు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు





**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : శ్రావణ మాస నాగుల పంచమి సందర్భంగా మాజీ తాజా కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ అందరికీ నాగ పంచమి శుభాకాంక్షలు తెలుపుతూ చవితినాడు నాగదేవత అమ్మవారికి ఉపవాసం ఉండి పంచమి నాడు పుట్టకపోయి పాలు పోసి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి ఆమె ఆశీర్వాదం తీసుకోవడం మన హిందూ సాంప్రదాయ ఆనవాయితీగా కొలుచుకుంటూ ఎలాంటి కీడులు జరగకుండా ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో అందరిపై దయ చూపాలని వేడుకోవడం జరిగింది. తాండూర్ పట్టణ గాంధీనగర్ మహిళలందరం కలిసి పుట్టకేల్లి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి వాయినాలు ఇచ్చుకుంటూ నాగదేవత ఆశీర్వచనలు తీసుకోవడం జరిగింది

# వనపర్తి క్రీడలకు పుట్టినిల్లు

జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీధర్



**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : వనపర్తి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ సుధీర్ రెడ్డి ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాస్థాయి జిల్లాస్థాయి అథ్లెట్స్ ను ఎంపిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి మొదటి నుంచి కూడా క్రీడలకు పుట్టినిల్లు అని ఆనాటి నారాయణదాసు పిడి శిక్షణలో అనేకమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో క్రీడలకు ప్రాతినిధ్యం వహించి వనపర్తికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని ఈ గొప్పతనం నారాయణదాసు కి చెందుతుందని కొనియాడారు అదే పరంపర కొనసాగాలని క్రీడలకు సంబంధించిన ఎలాంటి అవసరాలు సౌకర్యాలను సమకూర్చడంలో మా సహాయ సహకారాలు ఉంటాయని వారన్నారు వెనకబడ్డ వనపర్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుల దేహదారుఢ్యాన్ని సాధించడంలో తల్లిదండ్రులు పిల్లలకు క్రీడాకారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని అప్పుడే వారు క్రీడల్లో రాణిస్తారని సూచించారు జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు ఆగస్టు మాసంలో 3,4 తేదీలలో హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ కొరకు వనపర్తి జిల్లా సెలక్షన్ను ఈరోజు స్థానిక డాక్టర్ బాలకృష్ణయ్య స్టేడియంలో జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ సెలక్షన్ను నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ యొక్క సెలక్షన్స్ యు /14 , యు /16, యు /18 మెన్ అండ్ ఉమెన్ ఈ గ్రూప్ లలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్స్ నందు జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 300 మంది అథ్లెటిక్స్ పాలు ఇవ్వడం జరిగిందని ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారుడు పాల్గొనడం సంతోషదాయకమని క్రీడాకారులను వారి తల్లిదండ్రులను జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ అభినందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధీర్ కుమార్ రెడ్డి మోహన్లాల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్ మరియు పీడీలు మంజుల రాధిక సునీత యువరాజు బసవరాజు మహేష్ శ్రావణ్ దామోదర్ స్వామి రాజశేఖర్ నరేష్ రాజప్ప నవీన్ తిరుపతి జబ్బార్ అనిత తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పతకాలు

## సాధించిన క్రీడాకారులకు సన్మానం




**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించి పతకాలు సాధించిన క్రీడాకారులకు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుర్రం కృష్ణ అధ్యక్షులు కొమురయ్య కార్యదర్శి మీరు వహాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో తైక్వాండో క్రీడాకారులు సహర్ష్ రెడ్డి , శివశ్మిక , అధ్య , శీతల్, మహీన్ ఫిర్దోస్ , సంజన, రాం నాయక్, వర్షిణి బంగారు పతకాలు సాధించారు. మయాంక్ తేజ్, స్వరిత్ తేజ్ , స్వాతి శ్రీ, రాం నాయక్ లు సిల్వర్ మెడల్ సాధించారు. వర్ధన్, అక్షోభ్య, వర్షిణి, అస్మిత , వేద శ్రీ, అద్విత లు బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ రమేష్ పవర్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ఖాన్, వినోద్ నాయక్ ల ఆధ్వర్యంలో నగరంలోని క్యూరియస్ టైక్వాండో అకాడమీలో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించి జిల్లా కీర్తిని చాటిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. క్రీడలు మానసిక దృఢత్వం తో పాటు చదువులో రాణించడానికి తోడ్పడతాయని ఉద్యోగాలలో సైతం క్రీడా కోటా క్రింద 2% మినహాయింపు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి పథకం సాధించిన క్రీడాకారులు నిరాశ చెందకుండా త్వరలో జిల్లా తైక్వాండ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జిల్లా స్థాయిలో రాణించి తమ సత్తా చాటాలని కోరారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి మెడల్స్ సాధించి జిల్లా అసోసియేషన్ కు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వీళ్లను తర్ఫీదునిచ్చి మెడల్ సాధించేలా కృషిచేసిన కోచ్ వినోద్ నాయక్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ వినోద్ నాయక్ సీనియర్ క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంట్లో బోర్ వేస్తే మురుగునీరు..

## అనారోగ్యాలతో ఆసుపత్రి పాలు





**జూలై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట లోని మాదాసు రామచంద్రయ్య కాలనీలో గత కొన్ని రోజుల నుండి ప్రతి ఇంట్లో బోర్ లో నుండి డ్రైనేజ్ వాటర్ రావడంతో కాలనీవాసులు అస్వస్థకు గురి కావడం జరుగుతుంది. చిన్నపిల్లలకు వామిటింగ్స్, విరోచనాలు,కడుపునొప్పి ఆస్పత్రి పాలు అవుతున్న కూడా పలుమార్లు అధికారుల మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులు రోడ్ ఎక్కారు..అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డ్రైనేజ్ నీరు ఎస్ ఆర్ ఆర్, ప్రణీత్ అంటీలియా, రైజినియా, హరితవనం, మొండికుంట చెరువుకు డ్రైనేజీ నీరంతా దాదాపుగా రెండు సంవత్సరాల నుండి మళ్లించారు. మదాసు రామచంద్రయ్య కాలనీ, బస్టాండ్ సమీపంలో వివిధ కాలనీలలో బోర్లు వేస్తే మురుగునీరు బోరు నుండి వచ్చే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఇప్పటి వరకు నీటి ముద్రితులపై సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించలేదు. కాలనీలో మురుగు కాల్వల పరిస్థితి దారుణంగా ఉంది. ఇది భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్యపరమైన సమస్యలకు జరగకముందే ఏదైనా చర్యలు తీసుకునే ఆలోచన ఈ అధికారులకు లేదని బిజెపి నాయకుడు ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా దుండిగల్ మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరి చెయ్యాలి. డ్రైనేజీ నీరు నిలవకుండా చేయడం వల్ల మా సమస్య తీరుతుందని అన్నారు. ఈ డ్రైనేజ్ సమస్యను శాశ్వత పరిష్కారం చూపాలని దుండిగల్ మున్సిపల్ అధికారులను స్థానికులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మల్లంపేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు విద్యతోనే బంగారు భవిష్యత్తు

మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు.

మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత.

జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్.

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** :వనపర్తి 10తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని.సన్మానించి.మానవ అక్రమ రవాణా పోస్టర్లను ఆవిష్కరించారు జిల్లాలోఅన్ని శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన రూరల్ డెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థఅన్ని ప్రభుత్వశాఖల సమిష్టి కృషితో మానవ అక్రమ రవాణ, బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు సాయంత్రం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావేశభవనంలో జులై 30వ తేదీ ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం, మరియు జులై నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ సందర్భంగా యాక్సెస్ టు జస్టిస్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మహిళ శిశు సంక్షేమశాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో సఖి, భరోసా, ఆపరేషన్ ముస్కాన్, షీ టీం, లీగల్ సర్వీసెస్, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ, జిల్లా వైద్య అధికారి,జస్టిస్ జోనల్ బోర్డ్, వివిధ శాఖలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్ని ప్రభుత్వశాఖల అధికారులకు, స్వచ్ఛంద సేవ సంస్థల వారికి మానవ అక్రమ రవాణాకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, అక్రమ రవాణా మరియు బాండెడ్ లేబర్ నేరాలలో ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు, దర్యాప్తు విధానం మరియు న్యాయపరమైన సేవలకోసం వివిధ అంశాలపైన అవగాహన క కల్పించారు. అనంతరం 2022 సంవత్సరంలో తల్లిదండ్రులు మరణించడంతో చదువుని మానేసి మహేష్ అనే అబ్బాయి చెత్త కాగితాలు ఏరుకుంటున్నారని సమాచారం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారికి తెలవడంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమా తామస్, ఆపరేషన్ ముస్కాన్ టీం సంయుక్తంగా చేరదీసి మహేష్ ను పాఠశాలలో చేరిపించారు,2025 సంవత్సరంలో పదవ తరగతి లో 480 మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచిన మహేష్ ను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించి, కేకును కట్ చేయించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలకు సాధించి పేద వారికీ సేవ చేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) అనేది ఒక తీవ్రమైన నేరం మరియు మానవ హక్కుల ఉల్లంఘన ఇది వ్యక్తులను బలవంతంగా లేదా మోసం చేసి శ్రమ లేదా లైంగిక దోపిడి వంటి పనులకు వినియోగించేందుకు రవాణా చేయడానికి సూచిస్తుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ మరియు ఆర్థిక బలహీనతను ఆసరాగా చేసుకుని పేదరికం విద్యాలోపం కుటుంబ సమస్యలు ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని, ఒంటరి వారిని, డబ్బు ఆశ చూపి రవాణా చేయడం జరుగుతుందని, బలవంతంగా పని చేయించడం వ్యవసాయం కార్మిక రంగం గృహ సేవలు వ్యభిచార గృహాలలో, బిక్షాటన గొర్రెల కాపరిగా ఇటుక బట్టీల లో, హొటళ్లలో, ఇండ్ల లో పని మనుషులుగా అనేక రకాలుగా పని చేయించుకుని తగిన వేతనం ఇవ్వకుండా వారిని నిర్బంధించి పని చేయించడం జరుగుతుందని ఇలాంటి వాటిని రాష్ట్రవ్యాప్తంగా నివారించడానికి ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ అనే స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని ఇలాంటి కేసులు మొదటిగా గుర్తించేది పోలీస్ అధికారులు కాబట్టి వీటి పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి



ఉంటే జిల్లా పరిధిలో మానవ అక్రమ రవాణా జరగకుండా అరికట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మానవ అక్రమ రవాణాను నివారించడానికి కఠినమైన చట్టాలు, పలు బి ఎన్ ఎస్ చట్టాలు ఉన్నాయని తెలిపారు. వాటి ద్వారా నేరస్తులను శిక్షించవచ్చని తెలిపారు. ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ మానవ అక్రమ రవాణా, బాల కార్మికులను గుర్తించే చర్యలు కొనసాగాలని అన్నారు.మానవ అక్రమ రవాణా జరిగితే ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ లైన్ 1098, డయల్ 100, 112 లకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి,డా " శ్రీనివాసులు, వనపర్తి జిల్లా డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, ఏ.హెచ్.టి.యు ఎస్సై, అంజద్, ముస్కాన్ ఎస్సై, రాము, జస్టిస్ జువనైల్ బోర్డు మెంబర్, గిరిజ, మానసిక వైద్యురాలు, పుష్పలత సఖి కోఆర్డినేటర్, కవిత, భరోసా కోఆర్డినేటర్, శిరీష, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్లు, వనజ, విజయ్, భరోసా, సఖి, ఆపరేషన్ ముస్కాన్, సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్న కాంగ్రెస్

పదేళ్ల పాలనలో 10 లక్షల రేషన్ కార్డులను రద్దు సినన బిఆర్ఎస్ ప్రభుత్వం



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, అందుగుల సత్యనారాయణ కందుకూరు మండలం ఎంపిటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి,మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్,ఎగ్గడి కృష్ణ వుండెల బాబురావు గోపిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, మహేందర్ కుర్మా సుధాకర్ రెడ్డ,దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందిని గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పోగా 10 లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేసి నిసిగ్గుగా నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరు లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులు ఇచ్చామంటూ చిలుక పలుకులు పలుకుతున్నారని అన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకే సారి 5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తూ నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ప్రజా ప్రభుత్వం నిర్మాయించిందని అన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రతి పేద కుటుంబానికి చేయూతనందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని వారు అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని .కప్పాటి పాండురంగా రెడ్డి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, తెలిపారు ,

# జాతీయ స్థాయిలో గ్రామీణ యువ పారిశ్రామికవేత్తలకు జె.ఆర్.డి. టాటా అవార్డులు







**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : భారతీయ యువ శక్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జె.ఆర్.డి. టాటా బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమం న్యూఢిల్లీ ఇండియా హాబిటాట్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర కమ్యూనికేషన్స్ మరియు ఈశాన్యాభివృద్ధి శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా న్యూ ఢిల్లీ లో ప్రారంభించి విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బి వై ఎస్ టి కార్యాలయ సిబ్బంది బాలానగర్లోని ఎంఎస్ఎంఈ ఇన్స్టిట్యూట్ హాల్లో ప్రత్యక్ష ప్రసారంగా ప్రదర్శించారు. బి.వై.స్.టి స్థాపకురాలు లక్ష్మీ వి. వెంకటేశన్ మాట్లాడుతూ, గ్రామీణ యువతలోని ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థిక స్థిరతను సాధించవచ్చు అని అన్నారు. జె.ఆర్.డి టాటా అవార్డులు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి బలాన్ని ఇస్తున్నాయి అని చెప్పారు.

**విజేతల వివరాలు:**

ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకున్న సంపత్ జి, "సిమి డిజైన్స్" అనే ఇంజనీరింగ్ డిజైన్ సంస్థను నిర్వహిస్తున్నారు.రన్నరప్ గా ఎంపికైన మయూర్ హివర్కర్, "ఉర్జా సౌర్ ఎలక్ట్రానిక్స్" ద్వారా పల్లె, పట్టణ ప్రాంతాలకు సోలార్ పవర్ పరిష్కారాలు అందిస్తున్నారు.వుమెన్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఈ. పంచామృతం కి లభించింది. ఆమె స్థాపించిన "ఇండో టూల్స్ %డ% డైస్" కంపెనీ దేశీయ, అంతర్జాతీయ ఇంజనీరింగ్ సంస్థలకు సేవలందిస్తోంది. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు రవి జె. కి లభించింది, "రిలయన్స్ డైమండ్ టూల్స్" సంస్థ ద్వారా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆర్థిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు, మాధ్యమ ప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు జ్యూరీగా పనిచేశారు. భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్ అధ్యక్షతన జ్యూరీ నామినేషన్లను పరిశీలించింది. ఈ కార్యక్రమాన్ని బి.వై.స్.టి అడ్వైజర్స్, ఎంటర్ప్రెన్యూర్స్ తదితరులు పాల్గొన్నారు




# తాండూర్ పట్టణ ఎంపీటీవో కార్యాలయం ఆవరణలో పుట్టకు ఘనంగా పూజలు







**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : తాండూర్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో నాగల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం తాండూర్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పుట్టతో పాటు ఆయా గ్రామాలలో పుట్టల వద్ద మహిళలు పూజలు నిర్వహించి పాలు పోశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న పుట్ట వద్ద మాజీ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎంపీడీవో కార్యాలయం ఆవరణ పుట్టకు తాండూర్ పట్టణ పరిధిలోని అయ్యప్ప నగర్ గ్రీన్ సిటీ కోకట్ రోడ్ పాత తాండూర్ శాంతినగర్ తదితర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాండూర్ తాసిల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, మండల విద్యాధికారి వెంకటయ్య, వ్యవసాయ శాఖ ,మండల పరిషత్ ఐకెపి కార్యాలయ సిబ్బంది పలువురు పుట్టకు పూజలు నిర్వహించి మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, సోమశేఖర్ తో పాటు పలువురు మహిళలు నాయకులు హరిహర గౌడ్ నిర్వహికులు ప్రశాంత్ మాజీ జడ్పిటిసి గౌడ్ మంజుల, మహిళా నాయకురాలు శకుంతల పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదానం చేసిన నిరాకులు పలువురి హనుమాన్నారు





# దేవరకొండ ఎమ్మెల్యే పర్యటన వివరాలు

**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : దేవరకొండ ఉదయం 9:30 గంటలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తారు.ఉదయం10:15 గంటలకు డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు విడుదల కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొంటారు. ఉదయం 11:00 గంటలకు డిండి మండల కేంద్రంలోని వి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మధ్యాహ్నం 12:30 గంటలకు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మధ్యాహ్నం 2:00 గంటలకు చింతపల్లి మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు



# విద్యారంగాన్ని విస్మర్శించిన కాంగ్రెస్..!

విద్యారంగా అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేయాలి.

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్.





**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : వనపర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయారని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహయ కారదర్శి కిరణ్ విమర్శించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గడచిన 18 నెలలో ఎక్కడ కూడా గురుకులాలకు, జూనియర్ కళాశాలలకు, సంక్షేమ హాస్టళ్ళ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయలేదన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యా శాఖను పెట్టుకుని నిధులు కేటాయించకపోతే విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త యూనివర్సిటీల పేరుతో వందల కోట్లు తమ ఆదాయాన్ని పెంచుకోవడం కోసం ఏర్పాటు చేయడం తప్ప ఎలాంటి ఉపయోగం లేదన్నారు.వందల కోట్లు పెట్టి అందాల పోటీలను పెట్టిన ముఖ్యమంత్రి విద్యారంగ అభివృద్ధికి బడ్జెట్ లేవనడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రులలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే కనీసం అనగారిన విద్యార్థులను పరామర్శించడానికి తనకి సమయం లేదన్నారు.పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు ఆంజనేయులు,రాజ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత ఎస్ ఎస్ వి ప్రసాద్ కు ఘన సన్మానం




**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : మేడ్చల్ జిల్లా కాప్రా మండలం అసరా సర్కిల్ కమిటీ కాప్రా సర్కిల్ వన్ జిహెచ్ఎంసి హైదరాబాద్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఈసీ నగర్ చర్లపల్లి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో ఈనెల 23 వ తారీకు రోజున సర్వ సభ్య సమావేశం నిర్వహించగా అందుకు ప్రెసిడెంట్ వరప్రసాద్ స్వాగతం పలుకగా వైస్ ప్రెసిడెంట్ డా"జి నాగేశ్వరరావు సీనియర్ సిటిజన్స్ కావలసిన, వారు అడిగిన సమస్యలను సామరస్యంగా పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, జిహెచ్ఎంసి సెంట్రల్ కమిటీ సభ్యులు హాజరై తెలంగాణ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత అయినటువంటి ఎస్ఎస్ వి ప్రసాద్ నుఘనంగాసత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వాలీబాల్ ఆటలు ఎన్నో టోర్నమెంట్స్ నిర్వహించి కోచ్ గా, రిఫరల్ గా, మేనేజర్ గా వ్యవహరించిన ఎస్ ఎస్ వి ప్రసాద్ ను పేరు ప్రఖ్యాతలు పొందాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ మీ అందరి సమక్షంలో ఈ సత్కారం నాకెంతో గొప్పగా జరగడం సంతోషం కల్పించిందని మీలాంటి అతిరధుల చేతుల మీదుగా నాకు సన్మానం జరగడం నాకు చాలా ఆనందంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందరికీ పేరుపేరునా ఆసరా కమిటీ సభ్యులకు మరియు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులకు మరియు జిహెచ్ఎంసి సెంట్రల్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులుసీ. ఎన్. రావు, రాజేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, జీ.వి నారాయణ, ఎల్లారెడ్డి, తదితరులు హాజరై ఎస్ ఎస్ వి ప్రసాద్ ను అభినందించారు.

# మంత్రి సీతక్కని కలిసిన టిఎన్జీవో ఉద్యగులు



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రానికి విచ్చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ శాఖామాత్యులు, ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంత్రివర్యులు, దనసరి సీతక్క ని టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశానికి మంత్రి సీతక్క హాజరు కాగా టీఎన్జీవో పక్షాన, మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఉద్యోగుల సమస్యలైన పెండింగ్ బిల్లులు, పి ఆర్ సి, ఈ హెచ్ ఎస్ అమలుతో కూడిన ఇతరత్రా అంశాలపై, అంగన్ వాడి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి , కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ , జిల్లా జాయింట్ సెక్రటరీ జాఫర్ హుస్సేన్, టిఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మంగమ్మ, విజయలక్ష్మి, సునీల్, అంగన్వాడి ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు అనురాధ తదితరులున్నారు.

# కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారికే పదవులు: మీనాక్షీ నటరాజన్

ప్రతీ కార్యకర్తకు గుర్తింపును ఇస్తాం: మహేశ్ కుమార్ గౌడ్



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : మహేశ్వరం సామాజిక న్యాయం పాటించిన సికింద్రాబాద్ జిల్లా అబ్జర్వర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ కంచుకోటను ఈసారి బద్దలు కొట్టేందుకు సరైన సైన్యాన్ని ఎంపిక చేశారని సికింద్రాబాద్ జిల్లా అబ్జర్వర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ని తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ క్యాంపు కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ లోని పదవులు ఆశావాహుల లిస్ట్ ను అందజేశారు, కేఎల్ఆర్. సికింద్రాబాద్ జిల్లాలో నామినేటేడ్ పదవులు, పార్టీ సహా అనుబంధ కమిటీలు, జిల్లా, డివిజన్ స్థాయిలో పదవులు ఆశించే ఆశావాహుల లిస్ట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పూర్తి సమాచారంతో పార్టీ పెద్దలకు నివేదిక ఇచ్చారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి, కష్టకాలంలో జెండా మోసిన వారికి, నమ్ముకుని కొత్తగా పార్టీలో చేరిన వారికి ఎవ్వరికీ అన్యాయం జరగకుండా. సామాజిక న్యాయం పాటించి పూర్తి స్థాయి నివేదికను తయారు చేశారు కేఎల్ఆర్,అండ్ టీమ్.జిల్లా అధ్యక్షులు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఆధ్వర్యంలో అనేక సార్లు మీటింగ్స్ పెట్టి పార్టీ క్యాడర్ నుంచి అభిప్రాయ సేకరణ, అంతర్గత సమాచారం అన్నింటినీ క్రోడికరించి ఆశావాహుల లిస్ట్ తయారు చేసి కాంగ్రెస్ అధిష్టానానికి అందజేశారు.

# ఫర్టిలైజర్ షాప్ ను తనిఖీ చేసిన డీఎఓ భాస్కర్

అక్షర విజేత మల్యాల కొండగట్టు



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో** : మల్యాల మండలంలోని డీసీఎంఎస్ 2 మల్యాల ఫర్టిలైజర్ షాప్ ను మంగళవారం వి భాస్కర్ అకస్మికంగా డీఎఓ వి.భాస్కర్ తనఖీ చేశారు.షాపులోని లైసెన్స్ మరియు బిల్లులను పరిశీలించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని,ప్రతి డీలర్ ప్రదర్శన బోర్డు,స్టాక్ రిజిస్టర్ మరియు రైతు వారిగా అమ్మకం రిజిస్టర్ ను ఏర్పాటు చేసి నమోదు చేయాలని,అధిక ధరలకు అమ్మిన,బ్లాక్ చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని,ఈపిఓఎస్ ద్వారానే అమ్మకాలు జరుపాలని తెలిపారు.



# సెటాతో లాభమెంత?



భారత్, బ్రిటన్ దేశాల మధ్య ఇరుదేశాల ప్రధానులు నరేంద్ర మోదీ, కీర్ స్టార్మర్ సమక్షంలో సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా)పై గత గురువారం సంతకాలు జరిగాయి. దీనినే 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్' అని కూడా అంటున్నారు. మూడు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కొనసాగిన సంప్రదింపుల పర్యవసానంగా రూపొందిన భారత్-బ్రిటన్ వాణిజ్య ఒప్పందం లాభనష్టాలపై ప్రస్తుత టారిఫ్ యుద్ధాల నేపథ్యంలో సహజంగానే విస్తృత చర్చ జరుగుతున్నది. సెటా కింద బ్రిటన్ తన దిగుమతుల్లో 99 శాతం సరుకులపై టారిఫ్‌లు ఎత్తివేయనున్నది. భారత్ ఎగుమతి చేసే వస్త్రాలు, పాదరక్షలు, తివాచీలు, వాహనాలు, చేపలు, పండ్లు మొదలైనవాటిపై సున్నా సుంకం ఉంటుంది. అయితే సుంకాలు ఎత్తివేసిన సరుకులన్నీ భారత్ ఎగుమతి చేసేవి కాకపోవడం గమనార్హం. అనేక వస్తువులు, వాటి ధరల విషయంలో చైనాతో భారత్ పోటీ పడాల్సిరావడం మామూలు విషయమేమీ కాదు. సెటా వల్ల ఇతర నష్టాలూ ఉన్నాయి. మొదటి ఏడాది భారత్‌కు రూ.4,060 కోట్ల నష్టం వాటిల్లుతుందని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ సంస్థ అంచనా వేస్తున్నది. ఈ నష్టం ఏటా పెరుగుతూ పదేండ్ల తర్వాత ఏడాదికి రూ.6,345 కోట్లకు చేరుకుంటుందని అంటున్నారు. అదే సమయంలో బ్రిటన్‌కూ తొలి ఏడాది సుంకాల ఎత్తివేత వల్ల రూ.3,884 కోట్ల నష్టం వస్తుంది. అంటే రెండు దేశాలూ ఇస్తినమ్మ వాయినం అన్నట్టుగా ఎంతో కొంత నష్టాన్ని భరించక తప్పదన్న మాట. సుంకాల ఎత్తివేత నష్టాలను అలా ఉంచితే, సెటాతో బ్రిటన్ నుంచి నాణ్యత లేని ఉత్పత్తులకు, ముఖ్యంగా ఆరోగ్యానికి హాని చేసే బిస్కెట్లు, చాక్లెట్లు, శీతల పానీయాలకు తలుపులు బార్లా తెరిచినట్టు అవుతుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. వీటిని వెన్నంటి అధిక బరువు, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయనేది జగమెరిగిన సత్యం. ఇంకా బ్రిటన్ నుంచి దిగుమతయ్యే ఖరీదైన మద్యం, కార్ల ధరలు భారత్‌లో దిగివస్తాయి. దీనివల్ల సామాన్యులకు ఒరిగేదేమిటనేది ప్రశ్న. వాణిజ్య ఒప్పందంలో భాగంగా కార్ల దిగుమతిపై భారత్ సుంకాలు ఎత్తివేయడం ఇదే ప్రథమం. బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే సూపర్ లగ్జరీ కార్లపై సుంకం ప్రస్తుత 110 శాతం నుంచి పదేండ్లలో 10 శాతానికి తగ్గిపోనున్నది. ఏసీలు, వాషింగ్ మెషిన్ల వంటి గృహోపకరణాలపైనా సుంకాలు దశలవారీగా సున్నాకు పడిపోతాయి. ఇవేవీ అత్యవసర సరుకుల జాబితా కిందకు రావని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ ఒప్పందం సరుకులకు మాత్రమే కాకుండా సేవల రంగంలోనూ బ్రిటిష్ కంపెనీలకు అవకాశాలు కల్పించడం తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమే. భారత్‌లో ఆఫీసులు లేని కంపెనీలూ సేవల రంగంలో ప్రవేశించడానికి ఇది అనుమతిస్తున్నది. న్యాయసేవలను ఈ పరిధిలో చేర్చకపోవడం గుడ్డిలో మెల్లగా భావించవచ్చు. తాత్కాలిక ఉద్యోగాలపై బ్రిటన్‌కు వెళ్లే భారతీయులకు అక్కడి సామాజిక భద్రతా పథకాల్లో చేరాల్సిన అవసరం లేకుండా చేసే మరో ఒప్పందంపై సెటాతో పాటే సంతకాలు జరగడం విశేషం. టీ, కాఫీ, బంగారు బిస్కట్ల విషయంలో సుంకాల కొనసాగింపు ద్వారా భారత్ జాగ్రత్తలు పాటించడం ముదావహం. నిజానికి బ్రిటన్‌తో భారత్ వాణిజ్యం చాలా తక్కువ. భారత్ ఎగుమతుల్లో బ్రిటన్ వాటా 3.3 శాతమైతే, దిగుమతుల్లో 1.2 శాతం మాత్రమే. ఈ నేపథ్యంలో సెటాపై మోదీ ప్రభుత్వం చేస్తున్న హంగామా కొంచెం అతిగానే కనిపిస్తున్నది.

# నిజాయితీ లేని రాహుల్ మాటలు

వరుసగా మూడుసార్లు అధికారంలోకి రాలేకపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి, కనీసం ఈసారైనా అవకాశం సంపాదించాలనే తపన పెరుగుతుండటంతో, అకస్మాత్తుగా బీసీలపై ప్రేమ కలుగుతున్నది. ఆయన ఈ నెల 24, 25 తేదీలలో బీసీల గురించి ఢిల్లీలో అన్న మాటలను గమనించండి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన కులగణన దేశంలో సామాజిక న్యాయానికి మైలురాయి అవుతుందని, మొత్తం దేశానికి మార్గదర్శి కాగలదని, ధనమూ, భూమి ఎవరి చేతిలో ఉన్నాయో ఇపుడు తెలుస్తుందని అన్నారు. తెలంగాణ కులగణన దేశ రాజకీయాల్లో భూకంపమవుతుందని కూడా అన్నారు. అంతటితో ఆగక, ఇన్నేళ్ళుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు కులగణన చేయకపోవటం పార్టీ తప్పుకాదని, తనదని, ఈ వర్గాల చరిత్ర, సమస్యలు కొంతముందుగా తెలిసి ఉంటే, అప్పుడే ఈ పనిచేసేవారమని చెప్పారు. ఈ మాటలలో ప్రస్తావనకు వచ్చిన రెండు విషయాలు ముందుగా చూసి, తక్కిన చర్చలోకి తర్వాత పోదాం. తెలంగాణలో జరిగిన కులగణనను మైలురాయి అని, దేశానికే ఆదర్శమని ప్రకటిస్తున్న రాహుల్ గాంధీ, ఆ ప్రక్రియపై బీసీ వర్గాల నుంచే వస్తున్న తీవ్ర అభ్యంతరాలను, వారు ఎత్తిచూపుతున్న లోపాలను, ఆ లెక్కలు ఏ విధంగా నియమ నిబంధనలకు విరుద్ధమైనవో ఇస్తున్న వివరణలను, కోర్టుల ముందు నిలవబోవన్న వాదనలను పరిగణనలోకి తీసుకున్నారా? తీసుకుని ఉంటే, బీసీల పట్ల నిజాయితీ గలవారు ఇటువంటి సర్టిఫికెట్లు ఇవ్వలేరు. బీసీల ఓట్ల కోసం కపటంగా వ్యవహరించదలచిన వారు మాత్రమే ఆ పనిచేయగలరు. ఆ వర్గాల స్థితిగతుల గురించి తనకు ఇప్పుడు స్పృహ కలిగిందంటున్న కాంగ్రెస్ నాయకుడు, కనీసం ఇప్పటికైనా అట్లా కలిగిన మాట నిజమే అయితే, తెలంగాణ కులగణనపై వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలు ఏమిటో తెలుసుకొని వివేచించేవారు. ఆయన పక్షాన, తనకు పూర్తిగా నమ్మకస్థురాలనే పేరున్న ఏఐసీసీ పర్యవేక్షకురాలు ఒకరు ఇక్కడ మకాం చేసి ఉన్నందున, ఆ భిన్నాభిప్రాయాలు ఏమిటో ఆయన చెవిన పడి ఉంటాయనే భావించాలి. వాటి గురించి తన అభిప్రాయమేమిటో మనకు తెలియదు. కానీ, ఈ రెండు రోజుల తన మాటలను బట్టి మాత్రం, ఆయన బీసీ వర్గాల ఆక్షేపణలను పట్టించుకోదలచుకోలేదనో, పట్టించుకోదగినవి కాదనుకున్నారనో భావించాలి.

అనగా, ప్రజాస్వామికమైన ఆక్షేపణలు అవే బీసీ ముఖ్యుల నుంచి వస్తున్నా లెక్కచేయని నాయకుడు, ఆ వర్గాలపై తనకు కొన్ని దశాబ్దాల రాజకీయం తర్వాత అవగాహన, ప్రేమ ఇపుడు కలుగుతున్నదని మాట్లాడితే, చిత్తశుద్ధితో కూడిన మాట అని ఆ వర్గాల వారు నమ్మాలన్న మాట. ఆయనకు చిత్తశుద్ధి ఉండినట్టయితే, ఆయా విమర్శకులతో హైదరాబాద్‌లోనో, ఢిల్లీలోనో సమావేశమై, వారి అభిప్రాయాలు విని, కులగణన విధానంలో మార్పులు అవసరమని తోస్తే ఆ పనిచేసి, అపుడు ఆ నివేదికను దేశానికి ఆదర్శం వగైరాలు అని ఉంటే బాగుండేది. ఆ విధంగా, ఆ తర్వాత కోర్టులలో ఏమి జరిగినా, ముందు డేటా అనేది సవ్యంగా ఉంటుంది. నిజానికి ఆ లోపభూయిష్టమైన గణన అయినా సరిగా జరగలేదన్నది అందరూ మాట్లాడుతున్నదే. ఆ ప్రశ్నావళిలో అక్కర లేని ప్రశ్నలు అనేకం ఉండటం, సేకరణ సిబ్బంది చాలా ఇళ్లకు వెళ్లకపోవటం, పోయిన ఇళ్లలో పలుచోట్ల ప్రజలు ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు ఇష్టపడకపోవటం వంటి కారణాలతో డేటా సేకరణ అన్నదే అసంపూర్తిగా తయారైంది. వివరాలు ఇవ్వని కుటుంబాల వద్దకు వెళ్లి జరిపిన రెండవ సర్వే కూడా విఫలమైందని అధికారులే వెల్లడించారు. ఒకవైపు బీసీ ప్రముఖుల అభ్యంతరాలు, మరొకవైపు పైన పేర్కొన్న పలు లోపాలను కలిపి చూసినపుడు, తెలంగాణ కులగణన నామకార్థపు నివేదిక మాత్రమేనని ఎవరైనా చెప్పగలరు. అయినప్పటికీ రాహుల్‌గాంధీ దానిని ఆకాశానికెత్తి మాట్లాడటం, తన రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవటానికే తప్ప, అందులో నిజాయితీ కనిపించదు. ఒకవేళ ఆ లెక్కింపు అన్నివిధాలా సక్రమంగా జరిగి ఉంటే, ఆ మేరకు రిజర్వేషన్లు పెరిగి ఉండేవా? కేంద్ర ప్రభుత్వం చట్ట ప్రకారం ఆ పని చేసేదా? అంతిమంగా కోర్టులు ఏమనేవి? అందరూ ఒత్తిడి చేసి రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయించటం వీలయ్యేదా? వంటివి తర్వాతి ప్రశ్నలు. కానీ, అసలు మౌలికంగా జరుగవలసిన కులగణన సవ్యంగా జరుగనప్పుడు ముందుకుపోయేది ఏ విధంగా? అప్పుడు జరిగేది, లోపల సరుకు లేని ఒక గుల్ల బొమ్మను తయారుచేసి ముందుపెట్టి, అది గాలికి కిందపడి పగిలిపోతే, చూశారా బొమ్మను చేయనైతే చేశామని బుకాయించేందుకు తప్ప అదెందుకూ పనికిరాదు. అదట్లుంచి, కులగణన నేడు గాక రేపు జరిగినా కోర్టుల నుంచి 50 శాతం ప్రశ్న ఎదురవుతుంది. అటువంటప్పుడు, కాంగ్రెస్ నాయకునికి ఓట్లపై గాక బీసీలపై ప్రేమ ఉంటే, ఆ సీలింగ్ ఎత్తివేతకు తక్కిన 'ఇండియా' కూటమి పార్టీలతో కలిసి ప్రభుత్వం వద్ద ప్రతిపాదించటం, ఒత్తిడి తేవటం చేయవచ్చు. అందుకు కాదనటం బీసీనని చాటిచెప్పుకొనే ప్రధానికి తేలిక కాదు. కాంగ్రెస్ విమర్శలను తిరస్కరిస్తున్న బీజేపీ, మీరు బీసీని ముఖ్యమంత్రి చేయండి, కాంగ్రెస్ పార్టీని గాంధీ కుటుంబం నుంచి విముక్తం చేసి బడుగు, బలహీన వర్గాలకు అప్పగించండి వంటి సవాళ్లను విసురుతున్నది. ఆ రొటీన్ రాజకీయాలను పక్కన ఉంచితే బీసీ కులగణన, రిజర్వేషన్లు అనే తక్షణ విషయాలకు సంబంధించి మాత్రం తమ నివేదిక దేశానికే ఆదర్శం, గేమ్‌ఛేంజర్, భూకంపం వంటి ఆర్భాటపు ప్రకటనలు చేయటానికి ముందు రాహుల్‌గాంధీ చేయవలసినవి అనేకం ఉన్నాయి.

ఇంతకాలం కులగణన జరుగకపోవటం తన పొరపాటే తప్ప కాంగ్రెస్ పార్టీది కాదని రాహుల్ మరొక మాట అన్నట్టు మొదట చూశాం. ఈ విషయమై చెప్పుకోవాలె గానీ చాలా చాలా ఉన్నాయి. పార్టీ గురించి, ఆయన గురించి కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ పార్టీ, ఆయన కూడా మొదటినుంచి బీసీలను మాత్రమే గాక బడుగు, బలహీన వర్గాలన్నింటిని తమ అధికారం కోసం ఉపయోగించుకుంటూ వస్తున్నారు. తెలియకనో, పొరపాటునో కాదు. తెలిసి తెలిసి ఉద్దేశపూర్వకంగా. ఇది ఊహాగానపు మాట కాదని చెప్పేందుకు బలమైన వాదనలు ఎన్నయినా ఉన్నాయి. ఆ వాదనలు స్వయంగా బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు కొన్ని దశాబ్దాలుగా చేస్తున్నవే. అందుకే వారు కాంగ్రెస్ నుంచి దూరమై తమ పార్టీలు ఏర్పాటు చేసుకోవటం, లేదా ఇతర పార్టీ ల వైపు మొగ్గటం చేస్తూ వస్తున్నారు. రాహుల్ గాంధీ మకుటం లేని యువరాజుగా కాంగ్రెస్‌లోకి 2004లో ప్రవేశించిన తర్వాత ఇరవయ్యేండ్ల కాలంలో ఈ ధోరణి తగ్గకపోగా మరింత పెరుగుతున్నది. అది ఆయన గమనించలేదా? తను బీసీల విషయం ఇన్నాళ్లు గుర్తించలేదని, ఇప్పుడు గుర్తించానని, లోగడ గుర్తించి ఉంటే పొరపాటును దిద్దుకునేవాడినని ఆయన ఇప్పుడు అంటున్న మాటల్లోనూ ఓట్ల కోసం చేసే కపటపు నటనలే తప్ప నిజాయితీ లేదు. 2004 కన్న ఎంతో ముందే బలంగా మొదలైన బీసీ వాదం, కులగణన డిమాండ్లు, రిజర్వేషన్ల హెచ్చింపు డిమాండ్లు రిజర్వేషన్లు అట్లుండగా తమ పార్టీలో పార్టీ ప్రభుత్వాలలో బీసీలకు పదవుల డిమాండ్ల వంటివన్నీ గత 20 ఏండ్లుగా ఆయన కండ్లముందే కదలుతూ వస్తున్నాయి. బయట అంతగా తెలియని మరొక విషయం చెప్పాలి. ఆయన రాజకీయాలలోకి వచ్చిన కొత్తలో, అప్పుడు యూపీలో కాంగ్రెస్ అతి బలహీనం గనుక, తమ సంప్రదాయిక స్థావరమైన అక్కడ పుంజుకుంటే గాని కేంద్రాధికారం సాధ్యం కాదని చెప్పి, అదెట్లా సాధించాలో అర్థం చేసుకునేందుకు రాహుల్‌గాంధీ తరచూ సాయంత్రం పొద్దుపోయినాక జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)కి వెళ్లి ప్రొఫెసర్లతో చర్చలు జరిపేవారు. వారు ఆయనకు, యూపీలో వెనుకబడిన తరగతులు (బీసీలు), వారి సంఖ్యాబలం, రాజకీయ బలం, వారి సమస్యలు, వారిని ఆకర్షించటం గురించి చాలా చెప్పేవారు. ఆ ప్రకారం ఆయన ఏమి చేసి ఏమి సాధించారన్నది అట్లుంచితే, తనకు బీసీలు, వారి సమస్యల గురించి తొలిరోజుల నుంచే స్పష్టంగా తెలుసునన్నది ఇక్కడ గుర్తించవలసిన విషయం. ఎవరూ చర్చించనిది మరొకటి ఉందిక్కడ. ఉదాహరణకు ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు తెలుసు. ఆ మేరకు చట్టాలున్నందున వారికి విద్య, ఉద్యోగాలు చట్టసభలలో రిజర్వేషన్లున్నాయి. వీటిలో కచ్చితంగా అమలవుతున్నది చట్టసభలవి మాత్రమే. తక్కినవి పలు కారణాలతో ఎడతెగని ఉద్యోగాల బ్యాక్‌లాగ్‌లు. వాటిని భర్తీ చేయగల మార్గాలున్నా అధికారంలో ఉన్నవారు ఆ పని చేయటం లేదు.



ఆ వర్గాలవారు పోరాడటం లేదు. మరి రేపు బీసీల లెక్కలు తేలితే ఏమి కావచ్చు? వీరికి రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్‌ల భర్తీకి రాహుల్‌గాంధీ పట్టుబట్టి ఏమైనా చేయగలరా? నిజమైన గేమ్‌ఛేంజర్ అది అవుతుంది తప్ప, తప్పుల తడక కులగణనల లెక్కలు, దానితో చేతులు దులుపుకొని బీసీలను భ్రమపెట్టడం, వారి ఓట్లు కొల్లగొట్ట జూడటం కాదు. బీసీల విషయం ఒకవైపు నడుస్తుంటుంది. రాహుల్‌కు బడుగు, బలహీనవర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే, మరొకవైపు ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్‌ల భర్తీకి గల మార్గాలను సూచిస్తూ ఇప్పటికే గల నివేదికలను బయటకుతీసి ఆ మేరకు తమ పార్టీ పాలించే రాష్ట్రాలలో, ఇండియా కూటమి రాష్ట్రాలలో అమలుచేసి చూపాలి. తాము అమలుచేస్తూ ఎన్డీయే ప్రభుత్వాలను ఒత్తిడి చేయాలి. ఇది చేసినప్పుడు, బీసీల విషయంలోనూ నిజాయితీ చూపగలరనే నమ్మకం ఏర్పడుతుంది. తన తప్పును ఇప్పుడు గుర్తించాననే ప్రకటనకు ఆచరణపూర్వకమైన రుజువు లభిస్తుంది. 2004 నుంచి ఈ రోజు వరకు రాహుల్‌గాంధీ సమర్థత రుజువైన సందర్భాలు ఏమంటే చాలా ఆలోచించవలసి ఉంటుంది. అసమర్థతలు ఏమంటే మాత్రం తడుముకోకుండా ఎన్నో చెప్పవచ్చు. ప్రస్తుతం బీసీ కులగణనల గురించి తను మాట్లాడుతున్నదానిలోనూ అధికారపు ఆశల ఎత్తుగడలు మినహా సమర్థత అనదగ్గది కనిపించటం లేదు. ముఖ్యమైన విషయం మరొకటి చెప్పుకోవాలి. బీసీల సమస్యలన్నీ కులగణనకు మాత్రమే పరిమితమై లేవు. ఆ లెక్కల ప్రకారం జరిగే రాజకీయ, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు బీసీలలోని కొన్ని తరగతులకు ఉపయోగపడుతాయి. ఆ పరిధిలోకి రాని బీసీ రైతులు, పలు వృత్తులవారు, ఇతర పనిపాటల వారు అంతకన్న పెద్ద సంఖ్యలో ఉన్నారు. రాహుల్‌గాంధీకి ఈ విషయాలు, వారి స్థితిగతులు, వారి బాగు కోసం చేసిన ఉదాహరణకు భూ సంస్కరణల చట్టాలు, సహకార చట్టాలు, బ్యాంకింగ్ రుణాల నియమాలు మొదలైనవి తెలియవా? వాటి అమలు కాంగ్రెస్ పాలనాకాలంలోనూ ఎంత అధ్వాన్నంగా ఉందో తెలియదా? వాటి అమలుకు కులగణనతో నిమిత్తం లేదని తెలియదా? అట్లాగే, తను అంటున్నట్టు ఎవరిదగ్గర డబ్బు, భూములు ఉన్నాయో కులగణన జరిగితే గాని తెలియదా? అందువల్ల ఆయన తన నటనలను వెంటనే మానివేసి చిత్తశుద్ధి చూపితే అనేక సమస్యలు పరిష్కారమవుతాయి. కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు దూరమవుతున్న బీసీల ఓట్లు అప్పటికి ఏమైన కొంత తిరిగివస్తే రావచ్చు గాని, ఇటువంటి నిజాయితీ లేని మాటలు మాత్రం వారిని నమ్మించలేవు. రేవంత్ రెడ్డితో పాటు సహ నటుడు కావటం వల్ల ఉపయోగం ఉండదు.

# పుతిన్‌కు పది రోజులే గడువు..

# మాట వినకుంటే ఆంక్షలకు బలి కావాల్సిందే..!

తనను తాను శాంతి దూతగా ప్రకటించుకుంటున్న డొనాల్డ్ ట్రంప్ మరోసారి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై మండిపడ్డారు. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందం చేసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా పుతిన్ తీరు మారకపోవడంతో కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్టు ఆయన తెలిపారు. శాంతి ఒప్పందానికి 50 రోజుల గడువు ఇచ్చిన ట్రంప్ తాజాగా 12 రోజుల డెడ్‌లైన్ విధిస్తున్నట్టు పేర్కొన్నారు. 'పుతిన్ తీరుతో తీవ్ర నిరాశ చెందాను. ఆయన చాలా అందంగా మాట్లాడతారు. కానీ, రాత్రి పూట మాత్రం జనాలపై బాంబులతో దాడికి దిగుతారు. అందుకే.. ఇంతకుముందు ఆయనకు ఇచ్చిన 50 రోజుల గడువును కుదిస్తున్నా. వచ్చే 10 లేదా 12 రోజుల్లో పుతిన్ రాజీకి రావాలి. లేదంటే సెకండరీ ఆంక్షల్ని ఎదుర్కోక తప్పదు. వంద శాతం చెబుతున్నా ఈ నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదు. ఈ విషయాన్ని నేను ఈ రోజు రాత్రి లేదా రేపు అధికారిక ప్రకటనతో వెల్లడిస్తాను' అని ట్రంప్ రష్యా అధ్యక్షుడిని హెచ్చరించారని బీబీసీ కథనం పేర్కొంది. రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ రష్యా ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కోసం గట్టిగానే కష్టపడుతున్నారు. ఇరుదేశాల అధ్యక్షులను విడివిడిగా వైట్‌హౌస్‌కు రప్పించి మాట్లాడిన ఆయన సఫలీకృతం కాలేకపోయారు. జెలెన్‌స్కీ వెనక్కి తగ్గాలనుకున్నా.. పుతిన్ ససేమిరా అంటున్న వేళ ఆంక్షల మంత్రతో రష్యాను ఒప్పించాలని ట్రంప్ విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఆ దేశంతో చమురు ఒప్పందం చేసుకొనే దేశాలపై టారీఫ్స్ విధిస్తామని.. తద్వారా రష్యాను దెబ్బకొట్టాలని ట్రంప్ భావిస్తున్నారు. అయితే.. ఆయన అస్త్రం ఏమేరకు ఫలితాన్నిస్తోందో చూడాలి.



## బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు కార్యక్రమం



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇట్టి సమావేశానికి కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి పాల్గొన్నారు. గంగాడి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ ,దేశ ప్రజలకు, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేస్తున్న సంక్షేమ పథకాలు , బడుగు బలహీన సబ్బండ వర్గాలకు , ప్రతి గ్రామానికి అందిస్తున్న మోడీ సుపరిపాలన చూసి ఆకర్షితులై మోదీ బాటలో నడిచేందుకు ,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించెందుకు సిద్ధముగా ఉన్నారని అందుకు బిజెపి నాయకులు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు, కరివేద మైపాల్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మడిచర్ల రాజు,రాష్ట్ర నాయకులుసొల్లు అజయ్ వర్మ, పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మంత్రిని కోరిన కేఎల్ఆర్


కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను విలీనం చేయండి

మంత్రి శ్రీధర్ బాబుతో కేఎల్ఆర్, మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డి భేట



**జులై 29 అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఫోర్త్ సిటీలో కందుకూర్ మండలంలో ఇతర గ్రామాలు, మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను శ్రీధర్ బాబుకు కేఎల్ఆర్, రంగారెడ్డి వివరించారు.ఈ సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ జీవో సవరణ, మహేశ్వరం మండలం, కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను కలిపే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, మహేశ్వరం, కందుకూర్ మండల ప్రజల అభిప్రాయాలపై ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని కాంగ్రెస్ పెద్దలు తెలిపారు.

## సపోటా పండ్లను రోజూ తింటే ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

### దయాబెటిస్ ఉన్నా కూడా..

సపోటా పండ్లలో విటమిన్లు ఎ, సి, ఇ లతోపాటు పలు రకాల బి విటమిన్లు, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. శరీరానికి పోషణ లభిస్తుంది. సపోటా పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్లలో ఉండేదంతా సహజసిద్ధమైన చక్కెరనే. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 50 నుంచి 60 మధ్యలో ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక దయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ పండ్లను ఎలాంటి అభ్యంతరం లేకుండా తినవచ్చు. కానీ మోతాదులో తినాల్సి ఉంటుంది. సపోటా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల కడుపు ఉబ్బరంతోపాటు గ్యాస్, అసిడిటీ వంటి జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

సపోటా పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరానికి శక్తి లభిస్తుంది. ఈ చక్కెరలు నిరంతరాయంగా రిలీజ్ అవుతూనే ఉంటాయి. దీంతో శక్తి లభిస్తూనే ఉంటుంది. ఈ పండ్లను ఉదయం తింటే రోజంతటికీ శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

సపోటా పండ్లలో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ పండ్లను తింటే శరీరంలో అధికంగా ఉండే సోడియం బయటకు వెళ్లిపోతుంది. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఈ పండ్లలో క్యాల్షియం అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. సపోటా పండ్లను తింటే దంతాల ఆరోగ్యం మెరుగు పడుతుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇలా ఈ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# సాహితీ ద్వారాలు తెరిస్తే విశ్వ దర్శనమే..



జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్ సి.నారాయణ రెడ్డి స్మృతిలో ఏటా ప్రదానం చేస్తున్న 'విశ్వంభర' జాతీయ సాహిత్య పురస్కారానికి (2025) గాను ప్రముఖ అస్సామీ కవి నీలిం కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 29న హైదరబాద్‌లో జరిగే కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేయనున్నారు. అస్సామీ సాహిత్యంలో ఒక ప్రత్యేక ముద్ర వేసిన కవి నీలిం కుమార్. సాధారణమైన మాటలతో అసాధారణమైన భావాలను అల్లగలిగే సత్తా ఆయనది. అలంకారాలు లేకుండా, లోతైన భావాలను ఆవిష్కరించే ఆయన కవిత్వం ఆసక్తికరమైన ప్రయాణం. విశ్వంభర అవార్డు సందర్భంగా నీలిం కుమార్‌తో వారాల ఆనంద్ ఇంటర్వ్యూ 'నమస్తే తెలంగాణ' పాఠకుల కోసం ప్రత్యేకం అవార్డు అంటే ఏమిటి? అవార్డును ఎట్లా పరిగణిస్తారు? ఇప్పటికే మీరు మీ కవిత్వానికి అనేక అవార్డులు పొందారు కదా. నా దృష్టిలో బహుమతి అంటే నా శ్రమకు గుర్తింపుగా, నా సాహిత్య రచనలకు మద్దతుగా నిలిచే ఒక గుర్తింపు. అయితే బహుమతులు మాత్రమే సాహిత్యకృతులను కొలిచే సాధనాలు కావు, తీర్పు చెప్పే ప్రమాణాలు కాకూడదు. ఒక రచయిత తన కళ పట్ల చూపే నిబద్ధతకు బహుమతులు గుర్తింపుగా నిలుస్తాయని నేను నమ్ముతున్నాను. అంతేకాదు, రచయితలలో ప్రేరణ నింపుతూ, మరింత విశిష్టమైన రచనలు చేయడానికి ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

**ఈశాన్య భారత రాష్ట్రాల్లో సాహిత్యం, ముఖ్యంగా కవిత్వ స్థితిగతులు ఎలా ఉన్నాయి?**

ఈశాన్య భారతదేశం వైవిధ్యానికి పెట్టింది పేరు. ఆ ప్రాంతం వైవిధ్యానికి, విభిన్నతకు నిలయంగా ఉంది. అక్కడ ప్రతి రాష్ట్రం తనదైన ప్రత్యేక గుర్తింపును కలిగి ఉండటం ఆ మొత్తం ప్రాంతానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది. భిన్నమైన భాషలు, మాండలికాలు, రంగురంగుల దుస్తులు, ఆచారాలు, పండుగల వంటి ప్రతి అంశమూ ఆ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాల నుంచి ఆ ప్రాంతానికి ఉన్న భౌగోళిక దూరం కూడా అక్కడి సాహిత్య స్వరాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దింది. అక్కడి కవిత్వంలోని విషయాలు, వస్తువులు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. ప్రజల పోరాటాలు, విజయాలు, ప్రకృతి సౌందర్యం, ఆచార సంప్రదాయాల సౌరభం ఇవన్నీ అక్కడి కవిత్వానికి ప్రాణం పోస్తాయి. ఈ తరం యువతలో చదువడంపై ఆసక్తి తగ్గిపోతుందన్నది ఇవ్వాల్టి పెద్ద ఫిర్యాదు. వారు ఎక్కువగా దృశ్య మాధ్యమాల వైపు, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వం టివి చూసే దిశగా ఆకర్షితులవుతున్నారని అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?నేటితరం చదువడం తగ్గిందని, వారు తమ దృష్టిని దృశ్య వీధులపై వీడియోలు, ముఖ్యంగా వంటివాటిపై మరల్చుకుంటున్నారని చాలామందిలో ఒక పెద్ద హృదయ వేదన ఉన్నది. ఇది పూర్తిగా నిరాధారమనటానికి లేదు. ఆధునిక సాంకేతికత, సామాజిక మాధ్యమాల విప్లవం మన జీవనశైలిని మారుస్తున్న సంగతిని అంగీకరించక తప్పదు. వీడియోలు వేగంగా వినోదాన్ని అందిస్తాయి. వేగం, సరదా, తక్షణ స్పందనలు ఇవన్నీ కొత్త తరం ఆ ప్రపంచంలో మునిగిపోయేలా చేస్తున్నాయి. కానీ, ఇది మొత్తంగా చదువడం నిలిచిపోయిందనే తుది తీర్పునకు రావడం సరైంది కాదు. పఠనపు అలవాట్లు మారుతున్నాయి, అంతే తప్ప అంతగా నశించిపోవడం లేదు. ఇప్పటి తరం చిన్నగా అయినా, నిశితంగా చదువాలని చూస్తున్నది. వారు పెద్ద నవలలు కాకుండా, కవిత్వం, సూక్తులు, బ్లాగులు, సోషల్ మీడియా ఆధారిత వ్యాసాలు చదువటం ఎక్కువగా చేస్తున్నా రు. డిజిటల్ ఫార్మాట్‌లో కూడా మంచి అంశాలు చదివేవారున్నారు. చదువడం ఒక పనిగా కాకుండా, దాన్నొక అన్వేషణగా పరిచయం చేయడం. పుస్తకం పుటల్లో జీవించే లోకాలను చూపించగలిగితే, కొత్త తరానికి చదువడం ఒక ఆటలాంటిదైపోతుంది. అంతేకాక, పుస్తక పఠనాన్ని తో పోటీ చేయించే ప్రయత్నం చేయకుండా, రెండింటినీ సమతుల్యతతో సమన్వయం చేయడం అవసరం.

**కృత్రిమ మేధస్సు పుంజుకుంటున్న ప్రస్తుత తరుణంలో అనువాదం ప్రాముఖ్యం, భవిష్యత్తు ఏమిటి?**

నిజమైన అనువాదానికి మానవ హృదయమే అవసరం. నేను గట్టిగా నమ్మేది ఏమంటే ఏఐ అనువాదం యాంత్రికమైన ప్రక్రియ మాత్రమే. అది పదాలను మార్చగలదు, గణితంగా సరిపోయే వాక్య నిర్మాణాలు ఇవ్వగలదు. కానీ, అది జీవాన్ని, జీవితాన్నివ్వలేదు. సాహిత్యం అనేది గణిత పద్ధతుల్లో కొలవలేని ఒక సజీవ ప్రక్రియ. దానిలో భావాల ప్రవాహం ఉంటుంది, సంస్కృతుల నిగూఢత ఉంటుంది, హృదయాల స్పందన ఉంటుంది. అవి యంత్రానికి చిక్కవు. ఏఐకి పదాల పరస్పర మార్పు సులభమే కానీ, ప్రజల మనసులు పలికే భాష, వారి వేదనల వెనుకనున్న మౌనం, హాస్యపు అంతర్లీన అన్వయం, కవిత్వపు కలల గుణగణాలు ఇవన్నీ మానవ అనుభూతితోనే పుట్టేవి. ఏఐ ఒక సాధనం మాత్రమే, మార్గం కాదు. సాహిత్యానువాదానికి అసలైన మూలం మనసు. భావానికి అర్థం చూపగలిగే కలాన్ని పట్టుకున్న చేతి చలనం.

**సాహిత్య రంగంలోకి అడుగుపెట్టాలనుకునే యువ ప్రతిభావంతుల కోసం మీ సూచనలు ఏమిటి?**

సాహిత్యాన్ని అభ్యసించాలనుకునే యువతకి కలమూ, రచనే కాదు%ొ% దాని ద్వారా సమాజపు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత కూడా ఉన్నది. రచన అనేది ఒక నిబద్ధత. అది లోతైన అధ్యయనం, సామాజిక సూత్రపాలన, ధైర్యమైన అభిప్రాయాన్ని కోరుతుంది. సాహిత్యంలో ప్రావీణ్యం వహించాలనుకునే వాళ్లు అధ్యయనం, పరిశీలన, అనుభవం ద్వారా పరిణతి పొందాలి. జీవనంలోని అన్ని అంశాల్లోనూ చైతన్యాన్ని కలిగిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే మార్గదర్శకులుగా ఎదగాలి. ఎందుకంటే వారు ఎప్పటికైనా భవిష్యత్తు నిర్ణయాలకు బాధ్యత వహించాల్సిన వారే. దేశ నిర్మాణంలో తమ పాత్రను నిర్వర్తించాల్సిన అవసరం ఉన్నది.

**కొత్త తరం వ్యక్తిత్వ నిర్మాణంలో సాహిత్య పాత్ర ఏమిటి?**

సాహిత్యం మన ముందు విస్తారమైన ప్రపంచానికి తలుపులు తెరుస్తుంది. అది మనలను సంకుచిత ఆలోచనలు, కట్టుబాట్లు కుళ్లిన అననుకూలమైన మనస్తత్వా ల నుంచి విముక్తం చేస్తుంది. సాహిత్యం భిన్నత్వాల నడుమ వంతెనగా నిలుస్తుంది. అది మనలను సంఘటనల మధ్య ఉన్న గోడలను అధిగమించి, ప్రపంచ పౌరులుగా మలచుకొనే శక్తిని కలిగిస్తుంది. ద్వేషం, సామాజిక విభేదాలు, అసమానత, అసహనం వంటి పరిమిత దృక్పథాల నుంచి బయటపడేందుకు సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం. ఇది మనలో అవగాహన పెంపొందించి, భిన్నత్వాన్ని అర్థం చేసుకునే దిశగా నడిపిస్తుంది. మతం, భాష, ప్రాంతం అనే అడ్డంకులను చెరిపేసి మానవత్వాన్ని, విశాలదృష్టిని ఆవిష్కరించే మార్గం సాహిత్యం. సాహిత్యానికి అడ్డుకట్టలుండవు. దాని పయనం విస్తృతమైనది, లోతైనది.

**కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వ పాత్రను మీరెట్లా విశ్లేషిస్తారు?**

కళ, సాహిత్యం, సంస్కృతిని అభివృద్ధి పరచడానికి, పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తుంది. ఈ ఆర్థిక మద్దతు సమాజంలో వాటి ప్రాధాన్యాన్ని నిలుపుకొంటూ, వాటి విలువను పెంచే పనిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సహాయంతో కళాకారులు, రచయితలు, సాంస్కృతిక సంస్థలు తమ ప్రతిభను వికసించుకునే అవకాశాన్ని పొందుతారు. కళలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వం సృజనాత్మకత, కొత్త ఆవిష్కరణలు, వైవిధ్యం వంటి మౌలిక విలువలను ప్రోత్సహిస్తుంది. దీని ఫలితంగా మన దేశపు సాంస్కృతిక దృశ్యాన్ని విశ్వవ్యాప్తంగా ప్రతిష్ఠించగలుగుతాం.

**దేశంలోని ఇతర భాషల కవిత్వంతో పోల్చితే అస్సాం కవిత్వం ఎలా ఉంటుంది?**

అస్సామీయ కవిత్వం అక్కడి సాంస్కృతిక ఛాయల ప్రతిఫలనం. వారసత్వం, సంప్రదాయాలు, జీవనశైలిలో ప్రతి పదంలోనూ ప్రతిధ్వనిస్తుంది. అయితే, నా నమ్మకం ఏమంటే మన దేశంలోని ప్రతి భాష, ప్రతి ప్రాంతానికి ఒక్కొక్క ప్రత్యేకమైన ప్రాంతీయత ఉంది. అదే వారి కవిత్వంలో ప్రత్యేకంగా మెరుస్తూ, స్థానికతను ప్రపంచానికి పరిచయం చేస్తుంది. నదులు, ప్రకృతి అందాలు, ధైర్యంగా పోరాడే ప్రజల జీవనగాథలు ఈ కవిత్వాన్ని జీవిత వాస్తవాలకు దగ్గరగా తీసుకువెళ్తాయి. మీ అద్భుతమైన కవితలకు ప్రేరణ ఏమిటి? వాటిలో కొన్ని నేను చదివాను, తెలుగులోకి అనువదించి సాహిత్య పేజీల్లో ప్రచురించాను కూడా జీవితానుభవాలే నా కవిత్వానికి మెరుపు, మూలం. జీవితంలోని విభిన్న అనుభవాలు, విభిన్న మనుషులను కలవడం, అనేక చోట్లను అన్వేషించడం, ప్రేమ, ఒంటరితనం లాంటి భావోద్వేగాల మధ్య ప్రయాణించడం ఇవన్నీ నాకు కవిత్వం పట్ల లోతైన ఆసక్తిని కలిగించాయి. ప్రత్యేకంగా నాకు అస్సామీ భాష అంటే ఎంతో మక్కువ. దానిలోని ప్రత్యేకమైన లయ, ఛందస్సు, సౌందర్యపూరితమైన స్వరాల రూపకల్పన ఇవన్నీ నాకు ప్రేరణనిస్తూ, నా భావాలను కవిత్వంగా మలచుకోవడానికి తోడ్పడుతాయి.

# జీరో గ్రావిటీ..!



నా ఆలోచనలన్నీ
ఆమె ఆకర్షణపు రేడియస్ పరిధిలో
కక్ష్యా వేగంతో ఆమె చుట్టూనే
పరిభ్రమిస్తున్నాయి..!
ఎడతెరిపి లేకుండా కురిసిన
ఆమె తొలిచూపుల తారల వర్షం
నన్ను జీరో గ్రావిటీలో ముంచేసింది..!
నా హృదయ పుస్తకంపై
ఆమె ముఖచిత్రపు ఉషోదయం
నాకు కొత్త ఫిజిక్స్‌ను పరిచయం చేసింది..!
నా గుండె దిక్సూచి ఇష్టం వచ్చినట్టు
తన దిశను మారుస్తూనే ఉంటుంది
ఆమె నడకల అలికిడి నాకు
తూర్పు దిక్కు అయింది..!
ఆమె మువ్వల అడుగుల అలజడి
నా తలపుల అక్షర కూర్పు అయ్యింది..!
ఆమె కురుల మేఘాల మధ్య మెరుపు
నా జీవితానికి ప్రేమనే మలుపు అయ్యింది..!
మూడుముళ్ల అయానిక బంధం సాక్షిగా
నా జీవన నదిలో ఆమె కలిసిపోయింది
మా ఇద్దరి ఫ్రీక్వెన్సీ ఒకేలా మారి
ఓ కొత్త అనునాదపు సంగీతాన్ని సృష్టిస్తుంది..!
ప్రతిరోజూ ఓ కొత్త సినిమా
హిట్ పాటలా మారి
న్యూటన్ గమన నియమాల తోడుగా
నవ కవిత్వమై విశ్వ వనంలో వికసిస్తుంది
ఇప్పుడు నా జీవితం
ఏక ధృవ అయస్కాంతం
ఏడు వర్ణాల సమ్మేళనం
రెండు హరివిల్లుల సంగమం

## డ్రై ఫ్రూట్స్‌లో ఇది కలిపి తింటే..
# పోషకాల పవర్ హైస్ మీ ఒంట్లో ఉన్నట్లే..



సాధారణంగా ప్రజలు డ్రై ఫ్రూట్స్‌ను రాత్రంతా నీటిలో నానబెట్టి తినడానికి ఇష్టపడతారు లేదా కొంతమంది అలానే తింటారు. కానీ తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయని మీకు తెలుసా? అవును, తేనె మరియు డ్రై ఫ్రూట్స్ రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అందువల్ల, మనం రెండింటినీ కలిపి తిన్నప్పుడు, దాని ప్రయోజనాలు చాలా రెట్లు పెరుగుతాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి డ్రై ఫ్రూట్స్, తేనె ఎల్లప్పుడూ మంచి ఎంపికలు. ఈ రెండూ తమకంటూ ప్రత్యేకమైన పోషక విలువలను కలిగి ఉంటాయి. అయితే, ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల లభించే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని మీకు తెలుసా..? పోషకాలు సమృద్ధిగా ఉండే డ్రై ఫ్రూట్స్, వాటికి తేనెలోని ఔషధ గుణాలు తోడై, అద్భుతమైన ఆరోగ్య లాభాలను చేకూరుస్తాయి.

డ్రై ఫ్రూట్స్, తేనె పోషకాల గని:

**డ్రై ఫ్రూట్స్ (ఎండు పండ్లు):** బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, అంజీర్, ఖర్జూరం, కిస్మిస్ వంటివి విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులకు గొప్ప వనరులు. ఇవి గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు, మెదడు పనితీరుకు, ఎముకల బలానికి తోడ్పడతాయి.

**తేనె:** సహజసిద్ధమైన చక్కెర, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, గొంతు నొప్పిని తగ్గించడానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది.

**తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

**శక్తిని తక్షణమే అందిస్తుంది:** డ్రై ఫ్రూట్స్, తేనె కార్బోహైడ్రేట్లకు మంచి వనరులు. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. వ్యాయామం చేయడానికి ముందు లేదా శక్తి తగ్గినట్లు అనిపించినప్పుడు వీటిని తీసుకోవడం చాలా ప్రయోజనకరం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: డ్రై ఫ్రూట్స్‌లోని విటమిన్లు, మినరల్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కలిసి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. తేనె జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడం ద్వారా జీర్ణక్రియను మరింత సులభతరం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది: బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది: వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్, తేనె మెదడు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను పెంచడానికి సహాయపడతాయి. విద్యార్థులు, వృద్ధులకు ఇది చాలా ప్రయోజనకరం. ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది: ఖర్జూరం, అంజీర్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడానికి సహాయపడతాయి.

**అలసటను తగ్గిస్తుంది:** శారీరక లేదా మానసిక అలసటతో ఉన్నప్పుడు, తేనెతో కలిపిన డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన స్వీటెనర్: చక్కెర బదులుగా తేనెతో డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల అనవసరమైన క్యాలరీలను తగ్గించుకోవచ్చు. అదే సమయంలో సహజసిద్ధమైన తీపిని ఆస్వాదించవచ్చు.

ఎలా తీసుకోవాలి?

ఒక గిన్నెలో మీకు నచ్చిన డ్రై ఫ్రూట్స్ (బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, కిస్మిస్, అంజీర్, ఖర్జూరం మొదలైనవి) తీసుకుని, వాటిపై ఒకటి లేదా రెండు చెంచాల స్వచ్ఛమైన తేనెను వేసి బాగా కలపండి. ఉదయం అల్పాహారంతో పాటు లేదా సాయంత్రం చిరుతిండిగా వీటిని తీసుకోవచ్చు. పాలు, పెరుగు, ఓట్స్ లేదా సలాడ్‌లలో కూడా వీటిని కలిపి తీసుకోవచ్చు.

**ముఖ్య సూచన:**

అతిగా తినకుండా చూసుకోవాలి. ఎందుకంటే డ్రై ఫ్రూట్స్, తేనె రెండూ క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారాలు. మధుమేహం ఉన్నవారు లేదా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. తేనెతో కూడిన డ్రై ఫ్రూట్స్ మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.ఈ వార్త మీకు అవగాహన కల్పించడానికి మాత్రమే అందించాం. దీన్ని ఇంటి నివారణలు, సాధారణ సమాచారం కొరకు అందించాం. టీవీ9 దీనిని నిర్ధారించలేదు. మీ ఆరోగ్యం లేదా చర్మానికి సంబంధించి ఏదైనా టిప్స్ పాటించే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

# మీ పిల్లలు మట్టి తింటున్నారా.? శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా.?





పిల్లలు బయట ఆడుకోవడానికి ఇష్టపడతారు. వారి మనస్సులు ఎల్లప్పుడూ రంగులు, అల్లికలతో కూడిన ప్రకృతి ప్రసాదాల పట్ల ఆకర్షితం అవుతున్న. అందుకని, వారి నోటిలో గుప్పెడు మట్టి వేసుకొని తినడం మీరు వినడం, చూడటం సర్వసాధారం. కానీ పిల్లలు అనుకోకుండా బురద తిన్నప్పుడు సరిగ్గా వారి శరీరంలో ఏమి జరుగుతుంది? ఈరోజు మనం ఈ స్టోరీలో పూర్తి వివరంగా తెలుసుకుందామా మరి..

పిల్లలు అనుకోకుండా మట్టిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు నేల రకం, దాని కాలుష్య స్థాయిని బట్టి మారుతూ ఉంటాయి. మట్టి తినడం పిల్లల జీర్ణవ్యవస్థ నాశనం అవుతుంది. పిల్లలు ప్రమాదవశాత్తు మట్టిని తిన్నప్పుడు, మొదటగా వారి శరీరం ఆ పదార్థాన్ని నిర్వహించడానికి ప్రయత్నించవచ్చు. ఫలితంగా, అది కడుపులో స్వల్ప వాంతులు లేదా వికారం వంటి స్వల్ప అవాంతరాలను కలిగిస్తుంది. శరీరంలోకి తీసుకున్న మట్టిని శు భ్రపరిచే ప్రయత్నంలో శరీర రోగనిరోధక వ్యవస్థ వాంతులు లేదా విరేచనాలను రేకెత్తిస్తుంది.

చాలా మంది పిల్లలకు, మట్టిని తిన్న వెంటనే ఎటువంటి తీవ్రమైన సమస్యలు ఉండవు. కానీ బ్యాక్టీరియా, పరాన్నజీవులు లేదా విష పదార్థాలను కూడా జీర్ణం చేసుకునే ప్రమాదం ఉంటుంది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. తల్లిదండ్రులు పరిష్కరించని ఏవైనా లక్షణాలను గమనిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. పిల్లల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కొంత ధూళి లేదా బురదను తీసుకోవడం ఒక పాత్ర పోషించే అవకాశం ఉంది.

మీ పిల్లవాడు బురద తినకుండా చూసుకోండి. ఈ విదేశీ ఏజెంట్లకు పిల్లవాడు సహజంగా గురికావడం వల్ల, అతని రోగనిరోధక శక్తి మంచి ఏజెంట్ల నుండి చెడు ఏజెంట్లను వేరు చేయడం నేర్చుకుంటుంది. ఇది పిల్లల జీవితంలోని తరువాతి దశలో ఏవైనా అలెర్జీ ప్రతిచర్యలు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.


పిల్లలు మట్టి తినడం వల్ల తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించే ప్రమాదాలలో ఒకటి. జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే కోలి లేదా సాల్మోనెల్లా వంటి వ్యాధికారక సూక్ష్మజీవులను తీసుకోవడం.

వివిధ బ్యాక్టీరియాలతో పాటు, బురదలో ఉండే గియార్డియా అనే పరాన్నజీవి కొన్ని జీర్ణ సమస్యలు, శరీరం నుండి నీటిని కోల్పోవడానికి దారితీస్తుంది. నేలలో పురుగుమందులు, భారీ లోహాలు వంటి రసాయనాలు అలాగే కర్మాగారాల నుండి వచ్చే హానికరమైన పదార్థాలు కూడా ఉండవచ్చు. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది.

నిజానికి, సహజంగా నేలపై పడటం వల్ల పిల్లల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. అయితే,

తల్లిదండ్రులు తమ పిల్లలు తీసుకునే నీటిని పరిమితం చేయడంలో అప్రమత్తంగా ఉండాలి. వారు చాలా కలుషితమైన ప్రదేశాలకు వెళ్లకుండా చూసుకోవాలి. ఎందుకంటే అలాంటి పదార్థాలను ఎక్కువగా లేదా తరచుగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరమైన ప్రభావాలు ఉండవచ్చు. మట్టి లేదా ధూళిని ఎక్కువగా తీసుకోవడం ప్రమాదకరం కాబట్టి, మితంగా తినడం మంచిది.

# శివయ్య దర్శనానికి కాశీ వెళ్తున్నారా.? ఇవి చూడాల్సిందే..



వారణాసి.. ఇది భారతదేశ ఆధ్యాత్మిక కేంద్రం. ఏటా చాలామంది మంది భక్తులు ముక్కంటి దర్శనానికి వెళ్తుంటారు. అయితే ఇక్కడ కొన్ని ప్రదేశాలు మాత్రమే సందర్శిస్తారు. కాశీలో అనేక రహస్య దేవాలయాలు ఉన్నాయి. ఇవి చాలామందికి తేలింది. మరి వారణాసిలో ఉన్న రహస్య ఆలయాలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం..

పిత మహేశ్వర శివలింగం: ఈ ప్రత్యేకమైన ఆలయం షీట్ల వీధిలో 40 అడుగుల భూగర్భంలో ఉంది. ఒక చిన్న ద్వారం ద్వారా మాత్రమే చేరుకోవచ్చు. ఇది శక్తివంతమైన శివలింగం అని నమ్ముతారు. భక్తులు ఈ ద్వారం ద్వారా మాత్రమే దీనిని వీక్షించగలరు.

కాశీరాజ్ కాళీ ఆలయం: గొడోలియా చౌక్ సమీపంలో ఉన్న ఈ కాశీరాజ్ కాళీ ఆలయానికి సులభంగా చేరుకోవచ్చు. కానీ పర్యాటకులు ఇది ఎక్కడ ఉందొ తెలియక తరచుగా తప్పిపోతారు. గైడ్ ఎవరైన ఉంటె తీసుకొని వెళ్లడం మంచిది.

**బాబా కీనారామ్ మందిర్:** ప్రశాంతమైన, తక్కువ రద్దీ ఉన్న ఆధ్యాత్మిక అనుభవాన్ని కోరుకునే వారు ఈ ఆలయాన్ని తప్పక సందర్శించాలి. శైవ మతంలోని అఘోరి తీర్థయాత్ర స్థలం. ఇది రవీంద్రపురిలో ఉంది.

చింతామణి మహాదేవ్ మందిర్: కాశీ విశ్వనాథ్ కారిడార్ నిర్మాణ సమయంలో పాత భవనాల శిథిలాల మధ్య కనుగొనబడిన ఆలయం ఇది. ఈ ఆలయానికి శివుని పెద్ద కుమారుడు గణేశుడు పేరు పెట్టారు. అతన్ని చింతామణి అని కూడా పిలుస్తారు.

**కుంభ మహాదేవ్ మందిర్ (సముద్ర మంథన్):** కారిడార్ ప్రాజెక్ట్ సమయంలో వెలికితీసిన మరొక ఆలయం కుంభ మహాదేవ్ మందిర్ ఈ ఆలయం మణికర్ణికా ఘాట్ సమీపంలో ఉంది. ఈ భవనం మొత్తం శిల్పకళాతో ఆకట్టుకుంటుంది. అలంకరణలో కుంభ (కుండ) ఆభరణాలను విపరీతంగా ఉపయోగించినందున దీనికి కుంభ మహాదేవ్ అని పేరు పెట్టారు.

**భారత్ మాతా మందిర్:** ఇది భారతమాతకు అంకితం చేయబడిన అంతగా తెలియని ఆలయం. దేశ చరిత్రపై ఒక ప్రత్యేకమైన దృక్పథాన్ని అందిస్తుంది. వారణాసిలోని మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠం క్యాంపస్‌లో ఉంది. ఈ ఆలయంలో సాంప్రదాయ దేవతల విగ్రహాలకు బదులుగా, పాలరాయితో చెక్కబడిన అఖండ భారత్ భారీ పటం ఉంది. ఈ ఆలయం భారత మాతకు అంకితం చేయబడింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd. printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com